


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 07 మే 2025

పేజీలు 13


# బాధ్యతలేని అధికారులు..




**గ్రామీణాభివృద్ధి లో కీలక పాత్ర పోషించి.. ప్రజల సౌకర్యాలకు అందుబాటులో ఉండా ల్సిన అధికారులు బాధ్యత లేకుండా పంచాయతీ కార్యాలయా లకు చుట్టపు చూపుగా వస్తూ.. విధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న వైనం లేపాక్షి మండలంలో కొనసాగు తోంది. మండలంలోని 12 పంచాయతీలు ఉన్నాయి. అయితే ఒకటి లేదా రెండు చోట్ల తప్ప పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం ప్రజలను కార్యాలయాలు చుట్టూ తప్పించుకుంటున్న పరిస్థితి నెలకొంది.**

### పంచాయతీకి చుట్టపు చూపులు..

- కార్యాలయాల చుట్టూ ప్రజలు ప్రదర్శనలు
- పంచాయితీల అభివృద్ధిపై దృష్టిలేని కార్యదర్శులు
- పట్టణాలలో నాయకులతో చుక్కర్లు

**లేపాక్షి మేజర్ న్యూస్**

ప్రజలకు అందాల్సిన జనన, మరణ ధృవీ కరణ పత్రాలు జారీ చేయడంలో కార్యదర్శిలు పూర్తిగా విఫలయ్యారని తెలుస్తోంది. గ్రామీణా ప్రాంతాలలో ఎక్కడెక్కడ మురికి వాడలు మారి డ్రైనేజీలు దుర్వాసనతో వేదిస్తుంటే క్రమశిక్షణ లేని తాగునీటి సరఫరా లో పైపులైన్లు లేక రోడ్లుపై నీరు వృధాగా పోతున్న పట్టించుకున్న పాపన పోలేదు. కొన్ని గ్రామా లలోని కాలనీల్లో, విద్యుద్దీకరణ లేకపోవ డం, పరిస రాలు పరిశుభ్రంగా లేకపోవడం, నీటిఎద్దడి నివారణకు చర్యలు తీసుకోక పోవడం లాంటి ఎన్నో వున్నాయి. అయితే పంచాయితీలలో వున్న నిధులను ప్రత్యేక దృష్టిలో ఉంచుకుని వాటిని ఏ పనికి ఖర్చు చేస్తే బిల్లులు తమ చేతికి అందుతాయనే ఆలోచన తప్ప ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదు. మండలంలోని ఆయా పంచాయతీలకు జిల్లా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు లాంటి వారు పలానా గ్రామాన్ని సందర్శిస్తారనే సమాచారం వుంటే సమయానికి ముందే పంచాయతీ కార్యాలయాలకు చేరుకుంటా రు. అయితే ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు రారనే విషయం తెలిస్తే మాత్రం పట్టణాలలో వారికి కావాల్సిన నాయకులతో చెట్టా పట్టాలు వేసుకుని 'చక్కర్లు కొడుతున్నారు.

02



## గృహనిర్మాణ ప్రాజెక్టులను వేగవంతం చేయండి..

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో గృహ నిర్మాణ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవా రం కలెక్టర్ కార్యాలయంలో గృహనిర్మాణ పనులకు సంబం ధించి పురోగతిపై హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకటనారా యణతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్‌లో సామూహిక 'గృహప్రవేశం' నిర్వహించి, మూడు లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలనే ప్రభుత్వ ప్రణాళికను జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు జిల్లాలో జూన్ 12 తేదీ నాటికి 10,368 ఇళ్లు పూర్తి చేయాలని వాటిలో 7020 ఇళ్లు ఇంకా పూర్తి కాలేదన్నారు. గృహనిర్మాణ ప్రాజెక్టుల నిర్మాణానికి వేసవి అను కూలంగా ఉన్నందున లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డీఈఈలు సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని ఆదేశిం చారు. మండల స్థాయిలో

మిగతా 3లో



05

## అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు

### డిప్యూటీ తహశీల్దార్

స్థానిక కేజీబీవీ పాఠశాల సమీపానగల నూతన కాలనీలో ప్రభుత్వం పేదలకు కేటాయించిన స్థలాలు, పట్టాలు, భవిష్యత్తు అవసరాలకు, క్రీడా ప్రాంగణానికి కేటాయించిన స్థలంలో పలు అవకతవకలు అక్రమాలు జరిగాయంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు, వివిధ పత్రికల్లో కథనాలు రావడంతో వాటిపై నిజా నిజాలు నిగ్గు తేల్చాలని బత్తలపల్లి డిప్యూటీ తహసీల్దార్ షణ్ముఖ కుమార్ ఆధ్వర్యంలో 18 మంది సభ్యులు గల టీంలను ఏర్పాటు చేస్తూ ఆర్డిఓ ఆదేశాలు జారీ చేశారు.

## సీఎం పర్యటన తర్వాత తాడిపత్రికి కేతిరెడ్డి పెద్దారెడ్డి



### వైసీపీ నేతలకు స్పష్టం చేసిన ఎస్పీ జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లా పర్యటన ముగిశాక తాడిపత్రికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వెళ్లనున్నారు. ఈ విషయాన్ని ఎస్పీ జగదీష్ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిలకు తెలియజేశారు. గత సార్వత్రిక ఎన్ని కల తర్వాత చెలరేగిన ఘర్షణల నేపథ్యంలో కేతిరె డ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లకుండా నిలువరిం చారు. దీంతో పెద్దారెడ్డి హైకోర్టును ఆశ్రయించడం తో తాడిపత్రికి వెళ్లడానికి లైన్‌క్లియర్ అయ్యింది. ఐదు వాహనాలకు మించకుండా పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతిస్తూ ఈ మేరకు సెక్యూరిటీ ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం ఎస్పీ జగదీ ష్‌ను కలిసేందుకు జిల్లాలోని అన్ని నియోజకవ ర్గాల సమన్వయకర్తలు ప్రయత్నించారు. అయితే ఉరవకొండ నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలనకు ఎస్పీ జగదీష్ వెళ్లడంతో వీలుకాలేదు. దీంతో మంగళవారం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఎస్పీ కార్యాలయానికి వెళ్లి కోర్టు ఉత్తర్వు కాపీలను అడిషనల్ ఎస్పీకి అందజేశారు. ఇదే సమయంలో ఎస్పీ జగదీష్‌తో వారు మాట్లాడగా సీఎం చంద్ర బాబు పర్యటన తర్వాత పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లే ఏర్పాట్లు చేస్తామని

మిగతా 2లో

## ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు సంచలన తీర్పు

### 14 ఏళ్ళ సుదీర్ఘ విచారణ అనంతరం దోషులుగా ఐదుగురు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజక వర్గం, డి.హీరేహాళ్ మండలం, ఓబుళాపురం వద్ద వెలిసిన ఓబుళాపురం మైనింగ్ గనుల్లో అక్రమాలు జరిగాయ ని, ప్రభుత్వానికి రాయల్టీలు ఎగ్గొట్టారని, ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సీబీఐ పలువురిపై కేసులు నమోదు చేసింది. 14 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం హైదరాబాదు లోని సీబీఐ నాంపల్లి కోర్టు తుది తీర్పును మే 6వ తేదీ మంగళవారం వెలువరించింది. మొత్తం ఐదు మందిని దోషులుగా తేల్చింది. ఈ కేసులో ఏ1 గా ఓఎంసీ మేనేజింగ్ డైరెక్టర్ బీవీ శ్రీనివాస్ రెడ్డి, ఏ2 గా గాలి జనార్ధన్ రెడ్డి, ఏ3 గా రాజగోపాల్ రెడ్డి, ఏ4గా ఓఎంసీ, ఏ7గా అలీఖాన్ ను దోషులుగా తేల్చింది. గాలి జనార్దన్ రెడ్డికి 7 ఏళ్లు కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది.

**రూ.884 కోట్లు ప్రజాధనం దుర్వినియోగం :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా,

మిగతా 3లో

## జేఎన్టీయూఏ పరీక్షా ఫలితాలు విడుదల



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంత పురం పరిధిలో ఏప్రిల్ నెలలో నిర్వహించిన పరీక్షలు బి.టెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ ఫలితాలు, ఎంబీఏ మూడవ సెమిస్టర్ (ఆర్ 21) సప్లిమెంటరీ ఫలితాలు ఎంబీఏ మూడవ సెమిస్టర్ (ఆర్ 21) సప్లిమెం టరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగప్రసాద్ నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్‌రాజు, డాక్టర్ ఎస్.శ్రీధర్ తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జెఎన్‌టీయూఏ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

## ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి : గ్రంథాలయ అధికారి శిరీష



గార్లదిన్నె మేజర్ న్యూస్ : ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాలను సద్విని యోగం గార్లదిన్నె గ్రంథాల య అధికారి శిరీష పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక స్థానిక గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంప్ కు హాజరైన 22 మంది విద్యార్థిని విద్యార్థులుకు కథలు చదివించడం, కథలు చెప్పించడం,డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం, చెస్, క్యారమ్ నేర్పించడం జరిగినది అని గ్రంథాలయ అధికారి శిరీష తెలిపారు .. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన తర్వాత తాడిపత్రికి కేతిరెడ్డి పెద్దారెడ్డి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆయన చెప్పారు. అడిషనల్ ఎస్పీని కలిసిన తర్వాత అనంత, పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడారు. హైకోర్టు ఉత్తర్వులు అందజేసేందుకు తాము వచ్చినట్లు చెప్పారు. సీఎం పర్యటన ఏర్పాట్లలో బిజీగా ఉండడం వల్ల ఎస్పీని కలవలేకపోయామని, అయితే ముఖ్యమంత్రి పర్యటన ముగిశాక తగిన ఏర్పాట్లు చేస్తామని ఎస్పీ జగదీష్ చెప్పినట్లు వారు తెలియజేశారు. కోర్టు ఉత్తర్వులను అనుసరించి సెక్యూరిటీ ఇచ్చి పెద్దారెడ్డిని తాడిపత్రికి పంపాల్సిన బాధ్యత ఎస్పీపై ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

## కొనసాగుతున్న వేసవి శిక్షణ తరగతులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పౌర గ్రంథాలయ శాఖ మంగళగిరి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత శిక్షణా శిబిరంలో భాగంగా మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధీనంలో పనిచేస్తున్నటువంటి ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయ గుంతకల్లు నందు గ్రంథాలయ అధికారి పి కమ్మన్న ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గణితంలోని మెలుకువలు నేర్పుతూ రాజేంద్రప్రసాద్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హనుమంత రాయుడు మరియు విద్యతో పాటు, పాటలను విషయంలో అవగాహన పెంచి వినోదం కల్పించే క్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు గంగరాజు విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహగ్రంథాల అధికారి ఎం హేమలత, రికార్డు అసిస్టెంట్ సి రాము, గ్రంథాలయ పాఠకులు, వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నేటి నుండి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన

### రెండు రోజులపాటు ఉత్సవాలు





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్వస్తిశ్రీ విశ్వ వసు నామ సంవత్సరం వైశాఖ దశమి, ఏకాదశి బుధవారం గురువారం బెలుగుప్ప గ్రామం నందు వెలసిన, శ్రీ రామాంజనేయ స్వామి, శ్రీ విరూపాక్షేశ్వర స్వామి ఆశ్రమ నందు స్వామివారి ఆరాధన మహోత్సవము నిర్వహించబ డును. కార్యక్రమం వివరాలు బుధవారం: ఉదయం 6గంటల నుండి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారికి అభిషేకం (ఆరాధన) పూజ పూలతో ప్రత్యేక అలంకరణ అనంతరం మహా మంగళహారతి తీర్థప్రసాదవినియోగం నిర్వహించేదరు. సాయంత్రం 6 గంటల నుండి స్వామి వారికి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం మంగళహారతి నిర్వహిం చడమైనది. రాత్రి 7 గంటల నుండి భజన కార్యక్రమం మరియు ( నారాయణ సేవ) అన్నదాన కార్యక్రమం ఉంటుందని పీఠాధిపతులు ఈశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం (రథోత్సవం) ఉదయం 8 గంటలకు గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం, దేవనాంది పూజ, పంచగవ్య, ఆరాధన, రక్షాబంధనం, ఆచార్యాది, ఋత్వక్వర ణం, నవగ్రహపూజ, ప్రధానకలశ స్థాపన నూతనంగా చేయించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మ అమ్మవారి, విగ్రహాలకు పంచగవ్య అభిషేకం, పంచామృత అభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, నేత్రోన్మీలనం, పూజా కార్యక్రమం నిర్వహించబడును. 10:30 నుండి రథం దగ్గర నూతన రథాంగా ప్రకరణ, హోమము, రథబలి, పూర్ణాహుతి జరుగును. 12గంటల నుండి నారాయణ సేవ (అన్నదాన) కార్యక్రమం నిర్వహించబడును. మధ్యాహ్నం 3:02 నిమిషాలకు శుభ ఏకాదశి గడియలు నందు రథం పురవీధుల నుండి ఊరేగింపు నిర్వహించబడును కావున భక్తాదులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావలయునని శ్రీ విరపాటేశ్వర స్వామి ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ ఈశ్వర రెడ్డి స్వామి తెలిపారు.

## విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ ఉపకరణాల కొలతల కోసం 8న ప్రత్యేక క్యాంపు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోని విన్న ప్రతిభావంతులకు నాణ్యమైన కృత్రిమ కాలు కొలతల కోసం ఈనెల 8న అరవింద్ నగర్ లోని విభిన్న ప్రతిభావంతుల బాలికల వసతి గృహంలో ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి వినోద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కృత్రిమ కాలు కొలతల కోసం విభిన్న ప్రతిభావంతులు తమ సదరం సర్టిఫికెట్, రేషన్ కార్డు, రెండు పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు నకలు తీసుకుని ప్రత్యేక క్యాంపుకు హాజరు కావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం సెల్ :9110353497,8639081464 కు సంప్రదించాలని తెలిపారు.

## కెనారా బ్యాంకు వద్ద చోరీ

### రూ.లక్ష రూపాయల అపహరణ

గుత్తి, మేజర్ న్యూస్ : పట్టణంలోని తాడిపత్రి రోడ్డు నందు గల కెనారా బ్యాంకు ఎదురు మంగళవారం చోరీ జరిగినట్లు బాధితులు మల్లికార్జున వాపోయారు. మండలంలోని మాముదూరు గ్రామానికి చెందిన మల్లికార్జున తన అవసరం నిమిత్తం కెనారా బ్యాంకు లో బంగారు తకట్టు పెట్టి రూ లక్ష రూపాయలు తీసుకుని ఇంటికి వేళ్లేందుకు సదరు డబ్బులు ద్విచక్ర వాహనంలోని పెట్టాడన్నారు. గమనించిన గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం లోని డబ్బులు తీసుకుని పరారయ్యారన్నారు. సంఘటన పై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.

## బాధ్యతలేని అధికారులు..

▸▸ మొదటి పేజీ తరువాయి

అంతేకాకుండా ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు ఏదైనా పనులు ఒప్పిస్తే ఆ పనులను కింద స్థాయి సిబ్బందికి కేటాయించి బిల్లులు పేరుతో సంకకు బ్యాగ్ వేసుకుని పట్టణానికి హడావుడిగా పరుగులు తీస్తున్నా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెలే దేశానికి పట్టుకొమ్మ లుగా భావించి పంచాయతీలకు నిధులు పంపితే ప్రత్యేక ప్రణాళికగా మండలంలో ఏ ఒక గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి చేయక పోవడమే కాకుండా లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయినట్లు తెలు స్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు పంచాయతీ పరిపాలనపై గుట్టుగా విచారిస్తే నిజాలు బయటపడే అవకాశం వుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**పంచాయితీలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలి:**

మండలంలోని పలుపంచాయతీలలో సమయపాలన లేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్న ప్రజలను దృష్టిలో వుంచుకుని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టి పెట్టి అందుబాటులో లేని పంచాయతీ కార్యదర్శిలపై చర్యలు తీసుకుంటే ప్రజలకు ఇబ్బందులు తొలుగు తాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**పరిశీలించి చర్యలు తీసుకుంటా..**

మండలంలోని పలు పంచాయితీల్లో పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో సమయ పాలన పాటించడం లేదని తమ దృష్టికి వచ్చిందని, చాలా మంది ప్రజలు, కార్మికులకు అందుబాటులో వుండరని ప్రజల కూడా తమకు తెలియజేసారని ఎంపిడిఓ నరసిం హామూర్తి తెలిపారు. అయితే అటువంటి వారిపై దృష్టి సారించి క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడమే కాకుండా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## పెన్నహోబిలం హుండీల ఆదాయం రూ.10 లక్షల 96వేలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసిం హస్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని మంగళవారం లెక్కించినట్లు దేవాలయ కార్యనిర్వాహాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. స్వామి దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో హుండీల్లో సమర్పించిన నగదు, బంగారం, వెండి మిశ్రమ వస్తువులను లెక్కించినట్లు తెలిపారు. దేవదాయ శాఖ అధికారి వన్నూరు స్వామి పర్యవేక్షణలో 48 రోజుల్లో భక్తులు ముడుపులుగా హుండీల్లో వేసిన మొత్తాలను ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కించగా ఆలయానికి రూ. 10,96,642 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో సాకే రమేష్ బాబు వెల్లడించారు. నగదుతో పాటు రెండు అమెరికన్ డాలర్స్, 2 కేజీల 600 గ్రాములు వెండి మిశ్రమ వస్తువులు, 11 గ్రాముల 100 మిల్లి గ్రాములు బంగారం మిశ్రమ వస్తువులు భక్తులు కానుక రూపంలో హుండీల్లో సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు హనుమాన్ సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది ఏఎస్ఐ శ్రీశైలం, హెచ్ సి అయూబ్ భాష, ఉరవకొండ కెనరా బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం, సూపర్వైజర్లపై అనుచిత వ్యాఖ్యలు తగదు

### వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ఎం.ఎల్.హెచ్.పి / సిహెచ్ ఓలు తమ సమ్మెలో భాగంగా ఏఎన్ఎం , సూపర్వైజర్ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి, సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ తెలిపారు. మంగళవారం వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో వారి అనుచిత వ్యాఖ్యలు నివసిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . కొద్ది రోజులుగా వైద్య ఆరోగ్యశాఖలో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఎం ఎల్ హెచ్ పి లు తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేయడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇలాంటి తరుణంలో సాటి ఉద్యోగులైన ఏఎన్ఎం, సూపర్వైజర్లపై చులకన భావనతో అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. సాటి ఉద్యోగులు అన్న భావన లేకుండా వారిని కించపరుస్తూ ఉద్యోగుల స్థాయిని దిగజార్చే విధంగా మాట్లాడడం బాధాకరమన్నారు. ఇలాంటి చర్యలు సముచితం కాదని, ఈ విషయాన్ని ఉన్నత అధికారులు, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని గుర్తు చేశారు. సూపర్వైజర్లను ఇబ్బందులకు గురిచేసిన ఎం ఎల్ హెచ్ పి లపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఏఎన్ఎం లు సుకన్య, జ్యోతి, తిరుమలబాయ్, భ్రమరాంబ, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ లు బాబావలి, గనే నాయక్, రమేష్ బాబు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశుభ్రత పై అవగాహన

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్:



గుంతకల్లు పట్టణంలోని స్వీపర్ కాలనీ కథల వీధి నందు గల అంగన్వాడి సెంటర్లో శ్రీదేవి ఆధ్వర్యంలో కిషోర్ వికాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీదేవి పిల్లలకు పరిశుభ్రత గురించి తెలియజేశారు. ఇంటి బయట ఎలా మెలగాలో ఎవరితో ఎలా మాట్లాడాలో పిల్లలకి క్లుప్తంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్కే మైత్రి అంగన్వాడి టీచర్లు కళ్యాణి, ప్రసన్న, సుశీల పాల్గొన్నారు.

## అభయా ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అభయా ఫౌండేషన్ వారి సహకారంతో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు ఆర్ఓ వాటర్ ప్లాంట్ రోగులకు మంచి నీరు అందించడానికి, రోగుల కూర్చోవడం కోసం సిమెంట్ బళ్ళలు,కుర్చీలు, వీల్‌చైర్లు అందించడం జరిగింది.వీటిని అభయా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర, డీసీహెచ్ఎస్ డాక్టర్ కే.ఏ.పాల్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అభయా ఫౌండేషన్ ద్వారా సీయస్ఆర్ నిధుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు సీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ తెలియజేశారు. . మంచి కార్యక్రమానికి సహకరించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ,అభయా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర, అభయా ఫౌండేషన్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, తాతయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ మధు, వైద్య సిబ్బంది, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, చెరువు ఆయకట్టు ఛైర్మెన్ బోయ సత్యనారాయణ, సీనియర్ నాయకులు మారుతీ నాయుడు, ముత్యాల రాఘవ రెడ్డి, సీ.వెంకటేష్, మాసుల చంద్ర,పెద్దమట్లగొంధి అనిల్ కుమార్ యాదవ్, నాయకులు జడేజా,గుర్రప్ప, రాజబాబు, మాసుల ప్రకాష్, కాయల సురేష్ యాదవ్, మహేష్ యాదవ్ ,కాయల రమణ యాదవ్, పుల్లయ్య నాయుడు,డీలర్లు శివ యాదవ్, రాయల్ సత్య తదితరులు పాల్గొన్నారు.



## కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: కిశోరి వికాసం ప్రత్యేక కార్యక్రమం లో భాగంగా మంగళవారం గుమ్మగట్ట మండలం తాళ్ళకెర గ్రామ సచివాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి భీమేష్ , సి సి హనొకు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిశోరి వికాసం మే రెండో తారీకు నుంచి జూన్ 10వ తారీఖు వరకు 15 నుంచి 18 సంవత్సరాల వయసు పిల్లలను సమూహాలుగా ఏర్పాటు చేసి రోజుకు ఒక టీం ప్రకారం వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాల గురించి, బాలల హక్కుల గురించి ,బాలికల పోషణ గురించి , బాలికల రక్షణ గురించి, తదితర అంశాలపై వారికి శిక్షణ ఉంటుందన్నారు.అలాగే పాటల రూపంలో, దాన్సుల రూపంలో, నాటకీకరణ రూపంలో ఈ కార్యక్రమాలు జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ చదువుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా సమ్మర్ క్యాంపు గా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ కార్యకర్తలు ,వివో ఏలు నాగేంద్రమ్మ ,రాధిక,కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీపీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల సమాఖ్య లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీపీ దాసరి సునీత ఎంపీడీవో సాల్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వశక్తితో జీవించాలి అనే ఉద్దేశంతో మహిళలకు ఈ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించరన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎంపీడీవో గారు శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళల హాజరు పట్టికను అదేవిధంగా వారికి ఏ విధంగా శిక్షణ ఇస్తున్నారని స్వయంగా పరిశీలించారు కావున ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగ పరచుకొని ప్రభుత్వం అందించే కుట్టు మిషన్ సద్వినియోగ పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్ లక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

## నేటి నుంచి బండి సుల తిరణాల ఉత్సవాలు ప్రారంభం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలంలోని గుత్తి అనంతపురం కాసేపల్లి గ్రామాల మధ్యలో వెలిసిన సుంకులమ్మ ముత్యాలయ్య ఆలయ వద్ద బుధవారం నుంచి తిరుణాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి ఐదు రోజులు పాటు జరిగే ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ రెండు గ్రామాల ప్రజలే కాకుండా మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా జరుపుకుంటారు ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండేలా పోలీసు యంత్రాంగం కట్టిదిట్టమైన పద్ధతి ఏర్పాటు చేపట్టారు అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులు కోరారు బండి సుల రథాన్ని విశ్వభాలతో పామిడి మండలం రామరాజు పల్లి నుంచి కాసేపల్లి మీదుగా లాగిస్తారు ఇలా మూడు రోజులు పాటు రథాన్ని లాగించి శనివారం సుంకులమ్మ ముత్యాలయ ఆలయాల వద్ద రతాన్ని ఉంచుతారు అక్కడ తిరుణాల ఉత్సవం ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## పోలీసు పిల్లల సమ్మర్ కోచింగ్ క్యాంపులో మోరల్స్, ఎథిక్స్ పై తరగతులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహిస్తున్న పోలీసు పిల్లల సమ్మర్ క్యాంపులో ఈరోజు మోరల్స్, ఎథిక్స్ అనే అంశంపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర పాల్గొని మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో – అందుకు ఏమి చేయాలో చిన్నారులకు వివరించారు. అప్రమత్తంగా ఉండడం, భద్రత కోసం సామాగ్రి ఉంచుకోవడం, ఇతరుల సాయం కోరడం, గట్టిగా అరవడం, అనుచిత స్పర్శను గుర్తించడం, నిర్భయంగా ఉండడం, అనంత శక్తి నీవే అని తెలుసుకోవడం, ప్రతిఘటించడం, మన అనే వారితో బాధను పంచుకోవడం, డయల్ 100 కు లేదా 1098 కు కాల్ చేయడం విధిగా చేయాలని సూచించారు.

## ఖైదీల వ్యవసాయ క్షేత్రంలో మామిడికాయల వేలం పాట




బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: రెడ్డిపల్లి ఖైదీల వ్యవసాయ క్షేత్రంలో 3544 మామిడి చెట్లకు సంబంధించిన వేలం పాటను ఈనెల 9వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఆ క్షేత్రం పర్యవేక్షణ అధికారి కాంతా రాజ్ మంగళవారం తెలిపారు. మామిడికాయల వేలంపాటలో పాల్గొనదలచిన వారు అక్షరాల లక్ష రూపాయలు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. వేలంపాట సంబంధించి కడపరేంజ్ అధికారి పాల్గొంటారన్నారు. వేలం పాటలో పాల్గొని ధరావత్ దారులకు నిబంధనలు వర్తిస్తాయని ఆయన అన్నారు.

## కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి



శింగనమల,మేజర్ న్యూస్ : కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తరిమెల పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ,ఐసిడియస్ సూపర్ వైజర్ ధనలక్ష్మి తెలియజేశారు. శింగనమల మండలం లోలూరు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు పౌష్టికాహారం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఆడపిల్లలు స్కూల్ డ్రాప్ అవుట్స్ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు."ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కవిత,స్రవంతి,ఏఎన్ఎం ప్రమీలా, ఆశాకార్యకర్త మాదార్బీ తదితరులు పాల్గొన్నారు.

### గృహనిర్మాణ ప్రాజెక్టులను

## వేగవంతం చేయండి..

▸▸ మొదటి పేజీ తరువాయి

సంబంధిత మండల అధికారులు ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ లో భాగంగా 2029 నాటికి అందరికీ ఇళ్లు నిర్మాణ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం అందించే అదనపు సాయం కింద తెలిపిన విధంగా ఉండనుంది.రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో అదనపు ఆర్థిక సహాయం ప్రత్యేక జీవో ద్వారా అమలు చేయడం జరిగిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న గృహనిర్మాణ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని తెలిపారు. ఇప్పటివరకు 466 మంది లబ్ధిదారులు పై రుణాలు స్వీకరించారని తెలిపారు. జిల్లాలో 8 మండలాలు గృహ నిర్మాణంలో చాలా వెనకబడి ఉన్నాయని తెలిపారు. కదిరి అర్బన్, ధర్మవరం అర్బన్, లేపాక్షి, రామగిరి, సోమేందపల్లి, హిందూపురం, కొత్తచెరువు, సంబంధిత హౌసింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, లక్ష్యాలను అధిగమించే విధంగా మీరు కృషి చేయాలని ఆదేశించారు. 2019 నుండి 2024 వరకు వివిధ గృహ నిర్మాణం పనులపై పురోగతిపై సమీక్షించారు. వివిధ లేఅవుట్లపై సమీక్షించారు. ఆప్షన్ III కింద పనుల పురోగతిపై సమీక్షించారు. పునాది దశ, గోడలు, పై కప్పులు సంబంధించిన వివిధ దశలలో ఉన్న ఇళ్లు పురోగతి పనులపై ఆరా తీశారు.

### ఓబుళాపురం మైనింగ్ కేసులో

## సీబీఐ కోర్టు సంచలన తీర్పు

▸▸ మొదటి పేజీ తరువాయి

రాయదుర్గం నియోజక వర్గం, డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం పరిధిలో ఆంధ్ర, కర్నాటక సరిహద్దులో ఉన్న ఓబుళాపురం మైనింగ్ గనుల్లో అక్రమంగా తవ్వకాలు జరిగాయని, అటవీ భూములను ఆక్రమించడం, ప్రభుత్వానికి తక్కువ రాయల్టీలు చెల్లించడం, రూ.884 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందనే ఆరోపణలతో 2011లో సీబీఐ కేసు నమోదు చేసింది. అదే సంవత్సరం సెప్టెంబర్ 4వ తేదిన సీబీఐ గాలి జనార్దన్ రెడ్డిని అరెస్ట్ చేయగా, సీబీఐ దర్యాప్తు సమయంలో సుమారు 4 సంవత్సరాలు గాలి జనార్దన్ రెడ్డి జైలు శిక్ష అనుభవించారు. తర్వాత బెయిల్ పై విడుదల అయ్యారు. అయినా గాలి జనార్దన్ రెడ్డికి కొన్నేళ్లపాటు అనంతపురం, బళ్లారి, కడప జిల్లాల నుండి కోర్టు బహిష్కరించింది. తదనంతరం జరిగిన పరిణామాలతో బీజేపీ ని వీడారు. ఆ తరువాత కర్నాటకలో 2022లో ఆయన తానే వ్యవస్థాపక అధ్యక్షుడిగా కేఆర్పీ (కళ్యాణ రాజ్య ప్రగతి ) పార్టీని ఏర్పాటు చేశారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేఆర్పి పార్టీ ద్వారా విజయనగర జిల్లా గంగావతి నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఆయన గెలుపొందారు.

**సుదీర్ఘ విచారణ అనంతరం తుది తీర్పు:** 2011లో నమోదైన ఓఎంసీ కేసు సుమారు 14 సంవత్సరాల పాటు సుదీర్ఘ విచారణ జరిగింది. 3,400 డాక్యుమెంట్లతో దాఖలైన ఈ చార్జ్ షీట్లో 219 మంది సాక్షులను విచారించి సీబీఐ కోర్టు మొత్తం 9 మందిలో ఐఏఎస్ అధికారులు శ్రీలక్ష్మి, కృపానందంతో పాటు మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిలను నిర్దోషులుగా తేల్చింది. ఇందులో మరో నిందితుడు మృతి చెందినట్లు సమాచారం. అయితే సీబీఐ కోర్టులో ఈ తీర్పు వెలువడినప్పటికీ ఈ తీర్పును సవాల్ చేస్తూ గాలి జనార్దన్ రెడ్డి ఉన్నత స్థాయి కోర్టులను ఆశ్రయించే అవకాశం ఉంది.

### శ్రీ కన్యకా పరమేశ్వరి

## ఉత్సవ విగ్రహ ఊరేగింపు

### అమ్మవారి నూతన వెండి విగ్రహ చర ప్రతిష్ట



కణేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ పట్టణంలోని ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో మంగళవారం శ్రీ వాసవి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంకాలం వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం వారిచే నూతనంగా నిర్మించిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి వెండి విగ్రహమును ఊరేగింపుగా శ్రీ చిక్కనేశ్వర దేవాలయం నుండి అమ్మవారి దేవాలయం వరకు భక్తుల కోలాటం భజన కార్యక్రమాల నడుమ అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అమ్మవారి వెండి విగ్రహాన్ని శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో చర ప్రతిష్ట గావించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వారు అందరూ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ పి జగదీష్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకు న్నారు. మంగళవారం పెన్నహోబిలం దేవాలయం సన్నిధికి చేరిన జిల్లా ఎస్పీ పి జగదీష్ ను ఈవో సాకే రమేష్ బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయించి అనంతరం ప్రధానాలయంలోకి తీసుకెళ్లారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తి చెంత ఆలయ అర్చకులు రామకృష్ణ జిల్లా ఎస్పీ పి జగదీష్ వారి కుటుంబ సభ్యుల నామ గోత్రాలపై ప్రత్యేక పూజలు జరిపారు. తదుపరి అర్చకులు ఆయనను స్వామి శ్వేత వస్త్రంతో సత్కరించి, స్వామి ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. తదనంతరం అర్చకులు స్వామి విశిష్టత, ఆలయం చరిత్రను జిల్లా ఎస్పీకి వివరించారు. ఈవో రమేష్ బాబు పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలు ఈ నెల తొమ్మిది నుంచి జరుగుతున్నాయని, 17వ తేదీ ప్రధాన ఘట్టమైన బ్రహ్మ రథోత్సవం జరుగుతున్నట్లు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా ఎస్పీ పి జగదీష్ రథోత్సవ ఏర్పాట్లను అడిగి తెలుసుకుని, భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఏఎస్ఐ శ్రీశైలం, హెచ్ సి అయూబ్ భాష పాల్గొన్నారు.

## పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్
# ప్రహ్లాద బదిలీ

- 'మేజర్ న్యూస్' ఎఫెక్ట్
- అనతి కాలంలోనే అనేక అవినీతి ఆరోపణలు
- ప్రమోషన్ బదులు డిమోషన్
- శానిటరీ ఇన్స్పెక్టర్ గా మళ్లీ కదిరికే..
- ఉత్తర్వులు జారీ చేసిన మున్సిపల్ ఉన్నతాధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రహ్లాద బాధితులు
- కొత్త కమిషనర్ గా వి. క్రాంతి కుమార్.
- నేటి దినపత్రిక 'సూర్య'యాజమాన్యం, సిబ్బందికి ఫోన్లు, మెసేజ్ ల ద్వారా కృతజ్ఞతాభినందనలు తెలిపిన 'ప్రహ్లాదుని' బాధితులు.

( శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్)



ప్రహ్లాద, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్

పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ బి. ప్రహ్లాదను మున్సిపల్ ఉన్నతాధి కారులు ఎట్టకేలకు బదిలీ చేశారు. కమిషనర్గా బాధ్యతలు స్వీకరిం చిన తర్వాత 'రాజకీయ' అండదం డలతో అనేక అవినీతి, అక్రమా లకు పాల్పడినట్లు ఆయనపై అనేక ఆరోపణలు వెలువెత్తాయి. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో కమిషనర్ ప్రహ్లాద పలువురు బాధితుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వైనంపై 'సూర్య' నేటి దినపత్రిక (మేజర్ న్యూస్) వరుస కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే.

వీటన్నిటిపై ఎట్టకేలకు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ప్రహ్లాదను శానిటరీ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో పుట్టపర్తి నూతన మున్సిపల్ కమిషనర్ గా కో-ఆపరేటివ్ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేస్తున్న వి. క్రాంతి కుమార్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కాగా ప్రహ్లాద అవినీతి అక్రమాలపై ఎక్కడా రాజీ పడకుండా 'కలంపోరు' సాగించిన సూర్య నేటి దినపత్రిక యాజమాన్యం, సిబ్బందికి ఫోన్లు, మెసేజ్ ల ద్వారా పలువురు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కదిరిలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా పని చేసినప్పుడు కూడా ప్రహ్లాదపై అనేక అవినీతి, మహిళా వేధింపులు తదితర ఆరోపణలు ఉన్నాయి. కాగా మళ్లీ ఆయనకు కదిరికే పోస్టింగ్ ఇవ్వడం గమనార్హం. రాబోయే కొత్త కమిషనర్ అయినా పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని ప్రజలు కోరుతున్నారు.

## విజయవంతంగా ముగిసిన ఏపీ ఈసెట్ పరీక్ష

**పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జేఎన్టీయూఏ ఉపకుడుపతి, ఏపీ ఈసెట్ చైర్పర్సన్ ఆచార్య సుదర్శన్ రావు**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి తరపున జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్-2025 పరీక్ష మంగళవారం ఉదయం, మధ్యాహ్నం విజయవంతంగా ముగిసినట్లు ఏపీ ఈసెట్-2025 చైర్మెన్ ఆచార్య హెచ్. సుదర్శన రావు, కన్వీనర్ ఆచార్య బి.దుర్గా ప్రసాద్ తెలిపారు. మొత్తం రెండు రాష్ట్రాలలో కలిపి 35,187 మంది రిజిష్టర్ చేసుకోగా 34,228 మంది విద్యార్థులు హాజరయ్యారని 97.27 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తము 33,861 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా 32,956 మంది విద్యార్థులు హాజరయ్యారని 97.33 శాతం హాజరయ్యారని తెలిపారు. అలాగే తెలంగాణలో 1326 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా 1272 మంది విద్యార్థులు హాజరయ్యారని, 95.93 శాతం హాజరయ్యారని తెలిపారు. అనంతపురం జిల్లాలో 2,538 మంది రిజిష్టర్ చేసుకోగా 2,448 మంది విద్యార్థులు హాజరైనారని 96.45 శాతం మంది హాజరైనారని కన్వీనర్ ఆచార్య బి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షను సజావుగా నిర్వహించినట్లు ఏపీ ఈసెట్ -2025 చైర్మెన్ ఆచార్య హెచ్.సుదర్శన్‌రావు, ఏపీ ఈసెట్ -2025 కన్వీనర్ ఆచార్య బి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతలక్ష్మీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సు, అనంతపురం కళాశాలలను చైర్మెన్ ఆచార్య హెచ్. సుదర్శనరావు, ఆచార్య పి. ఆర్. భానుమూర్తి సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధికారులకు పలు సూచనలను, సలహాలను ఇచ్చారు. పరీక్షలు నిర్వహణలో నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

## అనంతపురం సర్వజనాసుపత్రిని
# 1200 పడకలకు విస్తరిస్తాం

**సర్వజనాసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం**

**ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**సప్తగిరి క్యాంపర్ సేవా కార్యక్రమాలను అభినందించిన ఎమ్మెల్యే**

**స్వచ్ఛంద సంస్థల సహకారం చాలా అవసరమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా త్వరలో విస్తరిస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని జేఎన్టీయూ రోడ్‌లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సప్తగిరి క్యాంపర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్లతో పాటు వైద్యాధికారులు, సప్తగిరి క్యాంపర్ ప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సప్తగిరి క్యాంపర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇప్పటికే సర్వజనాసుపత్రితో పాటు సిడి హాస్పిటల్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలలో 25 లక్షలతో ఆర్.ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడం రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వీల్ చైర్లు, ఫ్యాన్లు, కూలర్లు తదితర వాటిని అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేదలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వలన ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వాటిని కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

మరోవైపు అనంతపురం సర్వజనాసుపత్రిలో అవసరమైన భవనాల నిర్మాణానికి 38 కోట్ల తో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా వైద్య ఆరోగ్యశాఖ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబా బు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్మానించారు.

## గ్రామాలలో ప్రశాంత వాతావరణానికి సహకరించండి





**ఫ్యాక్షన్ ను ప్రోత్సహిస్తామన్న వారికి మద్దతు తెలుపుతారా అంటూ గ్రామస్తులతో చర్చించారు**

**విష సంస్కృతిని విడనాడండి అంటూ పిలుపు**

**ఎల్లనూరు మండలంలో టిడిపి శ్రేణుల పర్యటన**

అనంతపురం మేజర్ న్యూస్ : సింగనమల నియోజకవర్గ పరిధిలోని ఎల్లనూరు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాసాపురం పాపా నాయుడు, జయ రామకృష్ణ, రాము, అశోక్, మోహన్, యోగానంద రెడ్డి, మహేశ్వర్ రెడ్డిలు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మండలంలోని నీర్జంపల్లి, దంతపల్లి, కొత్తపల్లి గ్రామాలలో పర్యటించి గ్రామాలలో ప్రశాంత వాతావరణం కోసం సహకరించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కి మద్దతుగా గ్రామాలలో వారి వాహనాలను ఎక్కితే అనంతరం తమకు మద్దతుగా కూడా తమ వాహనాలను ఎక్కాలని వారు తెలిపారు. గతంలో తాను అధికారంలో ఉన్నప్పుడు ఫ్రాక్షన్ ను తెచ్చి ఇబ్బందులకు గురి చేస్తానని చెప్పిన వారికి మద్దతు తెలుపుతారా అంటూ గ్రామాలలో వారు ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో ఉన్న ఆయా గ్రామాలను మళ్లీ విష సంస్కృతిని తీసుకువచ్చేలా వారి వ్యవహారం మారేలా ఉందని దీనికి ప్రతి ఒక్కరూ చరమగీతం పాడాలంటూ వారు ప్రచారం నిర్వహించారు. విష సంస్కృతికి ఆద్యం పోసేలా వారు వ్యవహరిస్తే దానికి అందరూ వ్యతిరేకించాలంటూ గ్రామస్తులకు తెలియజేశారు. ప్రస్తుతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో గ్రామాలు ఉన్నాయని అయితే మళ్లీ అలజడులు సృష్టించేందుకు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో వారికి మద్దతుగా నిలిస్తే తమకు కూడా మద్దతు తెలపాల్సి ఉంటుందని తెలిపారు. ఎవరి వ్యవహారం వారి దగ్గర ఉంటే అన్ని సాఫీగా సాగుతాయని వారికి సూచించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో స్వేచ్ఛాయుత వాతావరణానికి తాము సహకరిస్తామని తెలిపారు. అదేవిధంగా ఎల్లనూరు మండలంలో పెద్ద ఎత్తున పర్యటించి ప్రశాంత వాతావరణము సహకరించాలని కోరుతామన్నారు.





## మోద పంచాయతీ పరిస్థితి పేరు గొప్ప..
# ఊరు దిబ్బ అనే చందంగా ఉంది
### పారిశుధ్య పనులు సరిగా నిర్వహించకపోవటంతో కంపుకొడుతున్న గ్రామాలు

**పరిగి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత మోద పంచాయతీకి మహర్దశ వస్తుందని ప్రజలకు ఆశలు రేకెత్తించారు. కానీ వారి ఆశలు ఆడియాశలయ్యాయి. అధికారుల ప్రజాప్రతినిధుల వల్ల ఎలాంటి అభివృద్ధి జరగలేదు.పంచాయతీలో మోద దాసరపల్లి గోరవనహళ్లి కోనపురం పుట్టుగుర్లపల్లి చెర్లోపల్లి ఆనంద్పాల్యం గ్రామలు ఉన్నాయి. గతంలో మాదిరిగా గ్రామాల్లో పారిశుధ్యం పైప్ లైన్ లీకేజ్ పనులు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కోడిగెనహళ్లి పరిగి నరసాపురం ఊటుకూరు పంచాయతీలలో అభివృద్ధి అనేది కనిపి స్తుండటంతో అది చూసిన మోద పంచాయతీ ప్రజలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. సచివాలయం దగ్గర కనిపిస్తున్న శుభ్రత ఏడు గ్రామాల్లో ఎక్కడ కూడా కనిపించడం లేదు ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్త చెదారం . డ్రైనేజీలో నిండిపోయిన మురుగునీటిని తరలించడానికి కూడా పంచాయతీ కార్యదర్శి రమేష్ కు తీరిక లేకపోవడంతో సచివాలయంలో కూర్చుని విధులు నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రతినిధులకు ఎన్నికల సమయంలో గ్రామాలను అభివృద్ధి చేస్తామని చెప్పి ఎమ్మెల్యేలు ఎంపీలుగా గెలుపొందడం కోసం చెప్పే మాటలు ఆరంభంలో ఉన్న ఆర్భాటం ఆచరణలో తప్పటడుగులేస్తుంది.ప్రజలను ముక్కు పిండి పన్ను వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ కనీస సౌకర్యాలు కల్పించడంలో లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోనపురం మోద లో వ్యర్థపు నీటితో డ్రైనేజీలు నిండిపోయి. కోనాపురం గ్రామానికి చేరుకునే రహదారి పైప్ లైన్ లో తాగునీరు లీకేజ్ అవుతూనే ఉన్నాయి.ఇండ్ల పరిసరాల్లో మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది.పారిశుధ్య చర్యలు తీసుకోవడంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ విఫలమయ్యారు.దోమలు పెరిగి ఇప్పటికే పలువురు విషజ్వరాల బారిన పడుతున్నారు దోమల నివారణకు చేసే ఫాగింగ్ గురించి పట్టించుకోవడం మరిచిపోయాడు.కనీసం దుర్వాసన వెదజల్లుతున్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు.తలుపు తెరిచిపెడితే దోమల,మురుగు కంపు భరించలేకపోతున్నం.దోమలు పందులు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎన్ని సార్లు మొరపెట్టిన స్పందన కరువైంది.పేరుకే గ్రామ పంచాయతీ దోమలు విపరీతంగా పెరిగిపోయాయి.రాత్రి కాగానే భయమేస్తుంటుంది.మురికి కాలువల్లో మురుగు నీరు నిలిచి దోమలు పెరుగుతున్నాయి.

పిల్లలకు జ్వరాలు వస్తున్నాయి.రాత్రి నిద్రపోలేకపోతున్నాం. పరిసర ప్రాంతాల నీరు ఇండ్ల ముందు నిలుస్తుంది.పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది.ఇంటికి బంధువులు వస్తే ఉండలేని పరిస్థితి నెలకొన్నది.ఎన్నిసార్లు విన్నవించినా పంచాయతీ కార్యదర్శి రమేష్ పట్టించుకోవడం లేదు.నేటికి సమస్యలు బావిలో కప్పలా ఉన్నవి.దోమల బెడద,మురుగు కంపుతో ఆ ప్రాంత ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగానే అభివృద్ధి జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. డిఎల్పిఓ ఉదయం పేపర్ కటింగ్స్ గ్రూపులో పంపించి పంచాయతీలో పనులు జరుగుతున్న చోట వదిలేసి మరోచోట ఫొటోస్ అప్లోడ్ చేసి పూర్తి చేసామని రిపోర్ట్ రాసి పంపియవగానే సర్దుబాటు చేసుకుంటున్నారు. సక్రమంగా విధులు నిర్వహించకుండా కొంతమంది పంచాయతీ కార్యదర్శులపైన చర్యలు తీసుకోవడం పూర్తిగా మర్చిపోయారు ప్రజా ప్రతినిధులు అయితే ఎన్నికల్లో ప్రతి ఇంటికి వెళ్లి మీ సమస్యలు తీరుస్తాం ఆరోగ్యంగా ఉండాలి మీరు అనీ మాటల్లో చెప్పి వెళ్లిపోయారు ప్రజల యొక్క ఆరోగ్యం మీకు పట్టదా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు
### డిప్యూటీ తహసీల్దార్

**ముదిగుబ్బ మేజర్ న్యూస్ :** స్థానిక కేజీబీవీ పాఠశాల సమీపానగల నూతన కాలనీలో ప్రభుత్వం పేదలకు కేటాయించిన స్థలాలు, పట్టాలు, భవిష్యత్తు అవసరాలకు, క్రీడా ప్రాంగణానికి కేటాయించిన స్థలంలో పలు అవకతవకలు అక్రమాలు జరిగాయంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు, వివిధ పత్రికల్లో కథనాలు రావడంతో వాటిపై నిజా నిజాలు నిగ్గు తేల్చాలని బత్తలపల్లి డిప్యూటీ తహసీల్దార్ షణ్ముఖ కుమార్ ఆధ్వర్యంలో 18 మంది సభ్యులు గల టీంలను ఏర్పాటు చేస్తూ ఆర్డిఓ ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో ఆదేశాల మేరకు మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ షణ్ముఖ కుమార్ ఆధ్వర్యంలో బత్తలపల్లి, రామగిరి, కనగానపల్లి, తాడిమర్రి మండలాలకు చెందిన రెవెన్యూ సిబ్బంది స్థానిక పోలీసుల సహకారం తో క్షేత్రస్థాయిలో ఇంటింటా తిరిగి గృహస్తులు వివరాల సేకరణ చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హత కలిగి ఉండి ప్రభుత్వం ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలాలు వారే ఉన్నారా? ఇతరులు ఉన్నారా? అన్న వాటిపై దర్యాప్తు చేస్తామని, ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాలు, ఇల్లా నిర్మా ణాలు చేపట్టిన వారి నుండి వాటికి సంబంధించిన ప్రభుత్వ ఆధారాలు పరిశీలించడం జరుగుతుందన్నారు..ఆయా స్థలాలు, ఇళ్లలో అర్హులు ఉన్నారా? ఇతరులు ఉన్నారా? అని గుర్తించి ఆ మేరకు సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందిస్తామని షణ్ముఖ కుమార్ తెలిపారు.

తర్యాప్తు నిమిత్తం సిబ్బంది ఇంటి వద్దకు వచ్చినప్పుడు లబ్ధి దారులు వారికి సంబంధించిన ఇంటి పట్టా, ఆధార్, రేషన్ కార్డు వంటి పత్రాలను అందుబా



టులో ఉంచుకొని సహకరిం చాలన్నారు. స్థానిక పట్టణ శివారులో గుంజేపల్లె పరిధిలోని సర్వే నెంబర్లు 826, 1190-1, 1190-3. సర్వే నెంబర్లలో నిరుపేదల ఇంటి పట్టాల నిమిత్తం ప్రభుత్వం 21.64 ఎకరాల భూమి కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో పలువురు నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే భవిష్యత్తు అవసరాల కోసం, క్రీడా ప్రాంగణ నిర్మాణం కోసం స్థలాలను కేటాయిం చడం జరిగిందన్నారు. ప్రభుత్వం కేటాయించిన స్థలాలను ఇతరులు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నా రని, భవిష్యత్తు అవసరాలకు, క్రీడా ప్రాంగణానికి కేటాయించిన స్థలాలను సైతం అక్రమంగా ఆక్రమిం చుకున్నట్లు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేయడానికి 18 మంది సభ్యులు గల దర్యాప్తు బృందాన్ని పంపడం జరిగింది అని, ఈ స్థలంలో అధికారికంగా రికార్డుల మేరకు 414 మందికి పట్టాలు కేటాయించినట్లు రికార్డులు తెలుపుతున్నాయని అందులో అర్హులను అనర్హులను ఈ సందర్భంగా గుర్తించడం జరుగుతుంది. తాసిల్దార్ నారాయణ స్వామి తెలిపారు. అనంతరం భవిష్యత్తు అవసరాల కేటాయించిన స్థలాలను, క్రీడా ప్రాంగణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి ఎవరైనా ఆక్రమించు కున్నట్లు గుర్తించిన వారిపై చర్యలు తీసుకోవడానికి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు తమకు సుమారు 15 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ఇంటి పట్టాలు మంజూరు చేయగా అనంతరం వచ్చిన పాలకులు, స్థానిక నాయకులు తమ స్థలాలను ఆక్రమించుకున్నారని తమకు న్యాయం చేయాలంటూ అధికారుల బృందానికి నివేదించారు.

## సామాన్య భక్తులకు లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం దూరం చేయొద్దు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలో వెలసిన శ్రీమతి కాద్రి లక్ష్మి నరసింహ స్వామి కి రెండు తెలుగు రాష్ట్రాల తో పాటు కర్ణాటక రాష్ట్రం పెద్ద ఎత్తున స్వామివారి దర్శనం కోసం ప్రతిరోజు వందల సంఖ్యలో ఆలయానికి వస్తుంటారని, సాధారణ పక్కులకు స్వామివారి దర్శనం అంతరాయం కలిగిస్తున్నారని, భక్తులకు స్వామివారి దర్శనం దూరం చేయొద్దు అంటూ ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాస్ రెడ్డికి హిందూ ధార్మిక సంస్థ ప్రతినిధి పుటాల లక్ష్మణ్ వినతి పత్రం అందజేశారు. ఎంతోమంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటే తమ ఇబ్బందులు వైదలుగుతాయని వేయ ప్రయాసలకోర్చి ఆలయానికి వస్తారని, ఇక్కడ విఐపి దర్శనాల పేరిట స్వామివారి దర్శనాన్ని



దూరం చేస్తున్నారని ఆరోపించారు. అద్దుల మన అభిప్రాయాలు పట్టణ వాసుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని వీఐపీ దర్శనాల పేరుతో ప్రతి ఒక్కరి దగ్గర 200 తీసుకోవాలని ఆలోచనను విరమించుకోవాలని ఈవోను కోరారు. లేనిపక్షంలో విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ ,కదిరి రక్షక దళ్, సింహకోట వినాయక భక్తమండలి, బాంబో గణేష్ భక్తమండలి, రాయల్ పీపుల్స్, ఫ్రెండ్స్ తరఫున ఉద్యమించాల్సి వస్తుందని అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక సమస్యల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ రెడ్డిని కలిసిన ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి.



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** మంగళ వారం తాడిపత్రి పట్టణంలోని జెసి స్వగృహంలో ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి మర్యాద పూర్వకంగా కలిసారు.శాలువాతో సన్మానించి మిఠాయిని తినిపించిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి. అనంతరం పలు అంశాలపై జేసీతో చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాటప్ప గారి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని కబ్జా చేశారు కాపాడండి!
### -బాధితులు ఆవేద



**హిందూపురం మేజర్ న్యూస్:** లేపాక్షి మండలం కొండూరు గ్రామ రెవిన్యూ పొలంలో తమ తండ్రి పేరు పై సర్వ హక్కుల గల 4 ఎకరాల సాగు భూమి ఓ భూస్వామి దౌర్జన్యంగా కబ్జా చేసి మోసం చేశారని ఆయన నుండి తమ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించి భూమిని కాపాడాలని కొండూరు గ్రామానికి చెందిన రత్నమ్మ, ముత్యాలమ్మ అనే బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో రత్నమ్మ, ముత్యా లమ్మ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కబ్జా అయిన భూమి వివరాలు వెల్లడించారు.తమ తల్లిదండ్రులు స్వర్గీయ జోగి అంజనప్ప,ముత్యాలక్క అనే దంపతులు ఉండేవారని, వీరికి తాము ఐదు మంది ఆడ పిల్లలు సంతానమయ్యారని,తమ తల్లిదండ్రులు కష్టపడి తమను పెంచి పోషించి పెళ్లి చేశారన్నారు.కొన్ని సంవత్సరాల క్రితం తల్లి కొడుకు అయినా న్యాతమ్మ ,వెంకటరామిరెడ్డి కు సంబంధించిన సర్వే నెంబర్ 165-3 లో 4 ఎకరాల సాగు భూమిని మా తండ్రి జోగి అంజనప్ప కొనుగోలు చేశారన్నారు.తమ తండ్రి పేరు పై పక్క రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు.అప్పటినుండి ఆ భూమిలోవర్షాధార పంటలసాగు చేసుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తుండే వారంన్నారు.2024లో తమ తండ్రి మృతి చెందడం జరిగిందన్నారు.తమ తండ్రి చనిపోయిన తర్వాత ఈ యొక్క భూమి మీ తండ్రి ద్వారా భూమి కొనుగోలు చేశానని నారాయణ రెడ్డి అనే వ్యక్తి తమ కుటుంబ సభ్యులపై దౌర్జన్యం చేసి భూమి కబ్జా చేశారని ఆరోపించారుఆయన నుండి తమకు రక్షణ కల్పించి తమ భూమిని కాపాడాలని వేడుకున్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం పై అవగాహన

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణం లోని ఎస్వి కే ఫంక్షన్ హాల్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారతదే శంలోని పేద ముస్లింల కొరకు



వారి భవిష్యత్తు కోసం వక్ఫ్ బిల్లును చట్టసవరణ చేసిన తర్వాత భారతీయ జనతా పార్టీ అవగా హన సదస్సు ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించా లని జాతీయ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మంగళవారం అవగాహన కల్పించారు. జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ , మాజీ శాసనసభ సభ్యులు, వక్ఫ్ బోర్డ్ కార్యక్రమ రాయల సీమ ఇంచార్జ్ కాపు రామచంద్రారెడ్డి, పాల్గొని మైనార్టీ సోదరులకు ఆ చట్టం గురించి పూర్తిగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి మాజీ శాసనసభ సభ్యులు ఎం ఎస్ పార్థసారధి, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీకృష్ణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, పిటి ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్, అమర్ దేవేందర్, మేకల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు రొద్దం ఉత్తమ రెడ్డి, తేపల్లి రామకృష్ణ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంతి యాజ్, ఉపాధ్యక్షులు నబీరసూల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదిక్, కదిరి పట్టణ అధ్యక్షులు పీట్ల రామక్రిష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ సమివుల్లా, కదిరి పట్టణ ఉపాధ్యక్షు రాలు పఠాన్ రీహానా, కృష్ణవేణమ్మ, షేక్ ముంతాజ్, హసీనా, కదిరి పట్టణం లోని ముస్లిం సోదరసో దరిమణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్తుకు కిశోర వికాసం శిక్షణా తరగతులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు మరియు శ్రీ మరీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి ఆదేశాల మేరకు మంగళవారం డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి గుంతకల్లు నందు కథలగేరి మరియు స్వీపర్ కాలనీ స్కావెంజర్స్ కాలనీ నందు సూపర్వైజర్ శ్రీదేవి మరియు పుష్పవతి మరియు మహిళా పోలీసులు అంగన్వాడి వర్కర్స్ సమక్షంలో కిశోర బాలికలకు ఆత్మస్థైర్యం మరియు ఉన్నత వ్యక్తిత్వం కోసం కిషోర్ బాలికలకు మనోవికాసం పెంపుదలకు సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. బాలికల భవిష్యత్తుకు కిశోర వికాసం శిక్షణ తరగతులలో మొదటి రోజులో భాగంగా మంగళవారం గుంతకల్లు కథలగిరి మరియు స్వీపర్స్ కాలనీ మరియు స్కావెంజర్స్ కాలనీ నందు కిషోర్ బాలికలకు మనోవికాసం పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి మాట్లాడుతూ ఈ నెల రెండవ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు కిశోర బాలికలకు బాలికల మనోవికాసానికి సంబంధించిన పలు అంశాలపై సచివాలయము మరియు అంగన్వాడీ సెంటర్స్ నందు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పలు అంశాల పైన మాట్లాడడం జరిగింది. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించడం అయినది. ఇంకా మహిళా పోలీసులు సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్స్ కూడా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమం నందు కిషోర్ బాలికలను భాగస్వామ్యం చేసుకొని వారికి గవర్నమెంట్ వారు ఇచ్చిన అజెండా ప్రకారం అన్ని పైన తెలిపిన అన్ని విషయాలలోనూ అవగాహన కల్పించాలి అని తెలియజేయడమైనది. సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ కిషోర్ బాలికల మనోవికాసానికి వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంతో అవసరమని అదేవిధంగా పౌష్టికాహారం తీసుకోవాలని బాల్య వివాహాల చేసుకోవడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. సూపర్వైజర్ పుష్పవతి మాట్లాడుతూ ఆన్లైన్ సేఫ్టీ మరియు రక్తహీనత గురించి మరియు రక్తహీనత లేకుండా తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరి సూపర్వైజర్ శ్రీదేవి సూపర్వైజర్ పుష్పవతి మరియు మహిళా పోలీసు లు భవాని, మైత్రి వార్డు కౌన్సిలర్ అంగన్వాడి వర్కర్లు సుశీల, రామాంజినమ్మ, వైజయంతి, కళ్యాణి, ఏఎన్ఎం లు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాలు సత్వరం చేపట్టాలి - ఎస్టియు




**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** కారుణ్య నియామకాలలో జాప్యం వలన చనిపోయిన ఉపాధ్యాయుల వారసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కారుణ్య నియామకాలు సత్కారం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎస్.టి.యు సత్య సాయి జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు జి.హరి ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్, హిందూపురం నందు, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మరణించిన ఉపాధ్యాయుల వారసులకు ఇంతవరకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడంతో వారి వారసులు తీవ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో ప్రభుత్వాలు కారుణ్య నియామకాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రయత్నం చేయడం లేదన్నారు. అలాగే 12వ పిఆర్సీ ఇప్పటికే 22నెలల ఆలస్యమైనందున వెంటనే పిఆర్సి కమిటీ నియమించాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, ఆర్థిక బకాయిల చెల్లింపుకు ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరారు.కేజీబీవి ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన కనీస వేతన స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శిగా కే రాము జిల్లా అధ్యక్షులు కార్యదర్శుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నాయకులు ఎం రమణారెడ్డి, ఎస్ రామాంజనేయులు, కె చంద్రశేఖర్ మా మాట్లాడుతూ పురపాలక పాఠశాలల్లో పోస్టులను ఉన్నతీకరించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులను మంజూరు చేయాలని కోరారు. 1998, 2008 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు, ఉద్యోగ భద్రత, ఒకరోజు గ్యాప్ తో పునర్ నియామకం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ కారుణ్య నియామకాలు, ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ఎస్టీయూ ముందంజలో ఉండాలని కోరారు. సామాజిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని కార్యవర్గ సభ్యుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు బి.ఎన్.ప్రసాద్, తిప్పన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు అందించిన ఆశా కార్యకర్తలు



**నార్పల,మేజర్ న్యూస్ :** ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి వెంటనే వేతనాలు పెంచాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయు డిమాండ్ చేయడం జరిగింది.ఈనెల 20వ తేదీ నుండి దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె నోటీసు బీ.పప్పూరు పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ కు అందించారు. ఈసందర్బంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి ,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఒప్పంద జీవోలను విడుదల చేయాలని, నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలను కల్పించాలని, డిమాండ్ సాధనకై కేంద్ర కార్మిక ప్రభుత్వాల సంఘాల పిలుపు మేరకు మే 26న జరుగుతున్న దేశవ్యాప్తంగా సమ్మెలో ఆశ వర్కర్స్ అందరూ పాల్గొంటారని తెలియజేశారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రభుత్వంగ సంస్థలు పరిరక్షించాలని ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు 26వేలకు వెంటనే పెంచాలని ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి,సీఐటీయు రామాంజనేయులు, రామ సుబ్బమ్మ, కృష్ణవేణి ,పద్మావతి,సునీత, అంజలికుమారి, లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 43 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జాతీయ రహదారిపై టోల్గేట్ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 43 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఈ సందర్భం గా పోలీసులు , సి ఎస్ డి టి జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోమందేపల్లి కి చెందిన రవికుమార్ మరో ఇద్దరితో కలిసి అనంతపురం జిల్లా చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని సేకరించి పావగడకు తరలిస్తుండగా పోలీసులు బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని రాప్తాడు స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి రేషన్ బియ్యాన్ని గోడౌన్ కి తరలించామని అధికారులు తెలిపారు .

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తుంపర్తి పరమేష్




**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం తుంపర్తి గ్రామానికి చెందిన టిడిపి నాయకుల ఎంఆర్పిఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు తుంపర్తి పరమేష్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాప్తాడు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సాని ఉషారాణి ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైయస్ షర్మిల పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పరమేసుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరమేశ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీలు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి ప్రధాన కార్యకర్తలుగా పనిచేసే పరిస్థితి ఉందన్నారు. దళిత వర్గానికి చెందిన తాను ఆ పార్టీలోకి వెళ్లడం సొంత ఇంటికి వెళ్లినట్లు ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# కిషోర బాలికలకు అవగాహన పోస్టర్ల విడుదల



**అనంతపురం క్రైం, మేజర్** కిషోర బాలికలకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పోస్టర్ల విడుదల కార్యక్రమాన్ని అర్బన్ పరిధి లోని మూడవ సచివాలయం లో కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడవ సచివాలయంలో కిషోర బాలికల మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. కిషోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ నులిపురుగుల నివారణ, రక్తహీనత నివారణ సంపూర్ణ ఆహార ఆరోగ్యము వ్యక్తిగత రుతు శ్రవణం నైపుణ్యం ఉపాధి, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, ఆత్మరక్షణ ఈ విషయాల మీద కిషోరీ బాలికలకు అన్ని తెలియజేయడమైనది రాణి నగర్ ఫోర్ వినాయక్ నగర్ టు టి ఎన్ ఆర్ కాలనీ అంగన్వాడీ టీచర్లు పాల్గొనడం అయినది. ఉమెన్ ప్రొడక్షన్ దివ్య, లక్ష్మి, అడ్మిన్ రవి, లక్ష్మీనరసమ్మ, సత్యవతి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు .

# టిడిపి నాయకుడి భౌతిక కాయానికి నివాళి అర్పించిన జెసి ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రూరల్ పరిధిలోని వంగనూరు గ్రామానికి చెందిన జెసి కుటుంబ అభిమాని, తెలుగుదేశం నాయకులు శివారెడ్డి గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి టిడిపి నాయకులు శివారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు సజావుగా నిర్వహించండి..

### డిఆర్ఓ విజయ సారధి



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ విజయ సారధి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షల ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ సయ్యద్ మౌలా, డిఎస్పి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈ నెల 12వ నుండి జరిగే ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా మీకు కేటాయించిన విధులు సక్రంగా నిర్వర్తించాలన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సయ్యద్ మౌలా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉదయం వేళ 36 సెంటర్ లలో మధ్యాహ్నం 22 సెంటర్ల లలో పరీక్షలు జరుగుతాయన్నారు.20 పోలీస్ స్టేషన్ల లో ప్రశ్నాపత్రాల నిలువ చేయడం జరిగిందని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ లు, సిటింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేయబడ్డాయన్నారు.జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ మెంబర్లుగా శ్రీరామరాజు, చెన్నకేశవ,ప్రసాద్, శ్రీనివాసులులను నియమించడం జరిగిందన్నారు. డిస్ట్రిక్ట్ బల్క్ ఇన్చార్జిగా వెంకటేశ్వర ప్రసాద్ నియమించబడ్డారని, ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహిం చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థు లకు త్రాగునీటి, ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సమయంలో విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకొని రాకూడదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి జిరాక్స్ షాపులు అనుమతించబడవని, పటిష్టమైన బందోబస్తు ద్వారా పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులను నియమించడం జరిగిందని తెలిపారు.



# ప్రజా రవాణా అధికారిని కలిసిన ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన రీజినల్ కమిటీ జిల్లా ప్రజా రవాణా అధికారిని మర్యాదపూర్వకంగా కలిసింది. మంగళవారం ఉదయం పుట్టపర్తి లోని ప్రజా రవాణా అధికారి మధుసూదన్ ను ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నబి రసూల్, నాగార్జున రెడ్డి తోపాటు శ్రీ సత్య సాయి జిల్లా నూతన అధ్యక్షుడు జి వై పి రావు, కార్యదర్శి శ్రీనివాసులు ల ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ మాట్లాడుతూ కార్మిక సమస్యలు పరిష్కరించడం కోసం మా వైపు నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా రవాణా అధికారి మధుసూదన్ ను ఎంప్లాయిస్ నాయకులు ఘనంగా సన్మానించారు.

# పొడిదుక్కిలో విత్తనాలు చల్లుట మట్టి నమూనా సేకరణ పై అవగాహన




**బుక్కపట్నం మేజర్ న్యూస్** వర్షాకాలం ముందు పొడి విత్తనాలు దుక్కిలో చల్లడం ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయని డిఆర్సిఏడీఏ సనావుల్లా సూచించారు. మంగళవారం బుక్కపట్నం మండలంలోని మారాల గ్రామంలో రైతు పొలంలో ప్రీ మాన్సున్ డ్రై సోయింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏడిఏ సైపుల్ల మాట్లాడుతూ దుక్కిలో అయిదు రకాల ప్రధాన పంటలతో పాటు 20 రకాల వివిధ పంటల గింజలను కలిపి చల్లలన్నారు. తొలకరి వర్షం కురిసిన వెంటనే విత్తనాలు మొలకెత్తడంతో పాటు సూక్ష్మజీవులు సంఖ్య పెరగటం ,నేల తేమ ఉండటం,నేల ఆరోగ్యంగా ఉండటం ,రైతుకు ఆదాయంగా వుంటుందన్నారు.అలాగే భూసార ఆధారిత ఎరువుల వాడకం పథకం కింద మట్టి నమూనాల సేకరణ విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి ఎస్ సతీష్ బాబు, ఆర్ఎస్కె సిబ్బంది ఆర్ బాబు, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఆముదాలగొంది లో కార్డెన్ సర్చ్ నిర్వహించిన పోలీసులు..



**మడకశిర రూరల్ మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు పెనుగొండ డిఎస్పి ఆధ్వర్యంలో మడకశిర అర్బన్ సీఐ నగేష్ బాబు,రూరల్ సీఐ,రాజ్ కుమార్,వారి సిబ్బందితో కలిసి మంగళవారం రోజు ఆముదాల గొంది గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా కర్ణాటక మద్యం,నాటు సారా,గ్యాంబ్లింగ్,మట్కా,మరి ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతియుతంగా కలిసిమెలిసి ఉంటూ ఎలాంటి సమస్యలకు దారి తీయకుండా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది.

# మెడికల్ ఆఫీసర్‌కు సమ్మె నోటీస్



**లేపాక్షి, మేజర్ న్యూస్:** లేపాక్షి మండలంలోని ఆశ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని ఆశా వర్కర్స్ ను కార్మికులు గా గుర్తించి,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని, నియామకాలు ప్రభుత్వ మే చేపట్టాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ సాధన కై కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు ఈనెల 20వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె లోకి సత్యసాయి జిల్లా ఆశా అందరూ పాల్గొంటామని తెలియజేస్తూ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట చిరంజీవి కి ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యం లో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి ఆఫీస్ బేరర్స్ రాధమ్మ, పద్మ, సత్యవతి మండ లంలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అతిసారా వ్యాధితో బాలిక మృతి.

### - 20 మంది కీ అస్వస్థత.



**రొల్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జి జి హట్టి గ్రామంలో మంగళవారం అతిసార వ్యాధి ప్రబలడంతో గ్రామంలోని ఒక బాలిక మృతి చెందిందని అదేవిధంగా 20 మంది ఆసుపత్రి పాలై చికిత్స తీసుకుంటున్నారని వైద్య అధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు జి జి హట్టి గ్రామానికి చెందిన అమూల్య(11)అనే బాలిక అతి సారా వ్యాధితో అధిక వాంతులు విరేచనాలు కావడంతో బాలిక మృతి చెందింది. గ్రామంలోని 20 మంది తీవ్ర అస్వస్థకు గురి కావడంతో స్థానిక గ్రామ ప్రజలు వైద్యాధికారులు హుటాహుటిన బాధితులను మెరుగైన వైద్యం కోసం మధుగిరి, రొల్ల, సిర, తుమకూరు ఆసుపత్రులకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారిని ఫైరోజ్ బేగం జి జి హట్టి గ్రామానికి వైద్య సిబ్బందితో చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు.

# ఆర్డిటి సేవలకు అంతరాయం లేకుండా చూడాలని వినతి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత నాలుగు దశాబ్దాలు పైబడి పేదలకు కూడు, గూడు, వైద్యం, విద్య, లాంటి ఎన్నో సేవలో అందిస్తున్న ఆర్డిటి సంస్థ అందించే సేవలకు అంతరాయం లేకుండా చూడాలని, స్థానిక ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళ వారం మంగళవారం రెవెన్యూ అధికారు లకు వినతి పత్రం అందజేశారు. ఆర్డిటి ద్వారా అర్హులైన వారందరికీ సేవలు అందాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి, యధావిధిగా అకౌంట్ సేవలు కొనసాగించడానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, రామాంజనేయులు, ఎం ఈ ఎఫ్ నాయకులు నరసింహులు, రమణ, ఉపాధ్యక్షులు, అశోక్, రామకృష్ణ, లక్ష్మీపతి, మాజీ సర్పంచ్, వెంకటరమణ, కిష్టప్ప, శ్రీనివాసులు, శ్రీరాములు, షబ్బీర్, ఆనంద్, గంగులప్ప, తిప్పన్న తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కిశోర వికాసం భవితకు సోపానం




**తనకల్లు, మేజర్ న్యూస్ :** కిషోర్ వికాసం భవిత కు సోపానమని ఐసిడిఎస్ సూపర్వై జర్ లక్ష్మీదేవి పేర్కొ న్నారు. నల్లచెరువు ప్రాజెక్టు సిడిపిఓ జయంతి ఆదేశాల మేరకు మండలంలోని బాలసముద్రం గోవిందువారిపల్లి, మారప్ప గారి పల్లి, కొక్కంటి క్రాస్ అంగన్వాడి కేంద్రాలలో కిశోరి బాలికల వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ముందుగా పురవీధులలో ర్యాలీ నిర్వహించి అనంతరం బాలికల సమావేశంలో సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ మాట్లాడుతూ బాలికలకు ఎదుర య్యే సమస్యలపై అవగాహన కల్పిం చేందుకు రాష్ట్ర ప్రభు త్వం కిషోర్ వికాసం పేరుతో ప్రత్యేక కార్యక్రమం రూపొందించిందని వాటి ద్వారా విద్య నైపుణ్యం ఎదుగుదల పోటీతత్వం వ్యక్తిగత శుభ్రత వంటి 12 అంశాలపై బాలికలకు అవగాహన కల్పించడం జరుగు తున్నదన్నారు. మే 2 నుండి జూన్ 10వ తేదీ వరకు మహిళా సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి 15 నుంచి 18 సంవత్స రాల లోపు బాలికలు 11 నుంచి 14 ఏళ్ల లోపు డ్రాప్ అవుట్ వారికి శిక్షణ కార్యక్రమంలో బాలికల సమస్య, పరిచయ ము, ఋతుక్రమ, పరిశుభ్రత, లైంగిక, విద్య, బాల్య వివాహము, సైబర్ మోసాలు ఆన్లైన్ భద్రత సమస్యలు, క్రీడలు ఆటలు, ప్రాముఖ్యత, బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఆంజనేయులు, మహిళా కార్యదర్శి తరుణ, అంగన్వాడి కార్యకర్తలు రమణమ్మ, గణమ్మ, లక్ష్మీదేవి, రాణి, సుకన్య, కిషోర్, బాలికలు, మహిళలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని వలి సాబ్ రోడ్ సచివాలయం పరిధిలోని చావడి మర్జింగ్ మంగళవారం ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో కిషోర్ వికాసం వేసవి ప్రత్యేక కార్యక్రమా లను నిర్వహించారు. కార్యక్రమంలో బాలికలు చిన్ననాటి నుంచే దృఢత్వం కోసం పౌష్టికాహారం తీసుకోవాలని, చదువుతోపాటు చట్టాలపై అవగాహన చేసుకుని ధైర్యంగా ముందుకు సాగాల న్నారు. విద్య ప్రాముఖ్యత, బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, ఫోక్స్ చట్టం గురించి వివరించారు. కిశోర బాలికలు సామాజిక, శారీరక అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే బాలికలం దరూ ఆటపాటలతో నృత్య ప్రదర్శన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అని రుతుక్రమం- పరిశు భ్రత గురించి కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ శ్రీలక్ష్మి, ఆలియా, అంగన్వాడి కార్యకర్తలు మాధవి, భాను ,సాయి, సమీనా తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని వినతి



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు మంగళవారం తహశీ ల్దార్ బి. బాబురావుకు స్మశాన వాటిక ఏర్పాటు కొరకు స్థలానికి కేటాయించాలని బూత్ కన్వీనర్ నరసింహులు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ద్వారణాల గ్రామంలో 100 కుటుంబాలపైగా నివసిస్తున్నామని ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించడానికి సరైన స్మశానవాటిక లేదని, గ్రామానికి సమీపాన జరుకువా రిపల్లికి వెళ్లే రహదా రిలో ఉన్నటువంటి స్థలాన్ని కేటాయిం చాలని తహశీల్దార్ బాబురావుకు వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన తహశీ ల్దార్ బాబురావు సంబంధిత సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

# ఉపాధ్యాయ అభ్యర్థులకు గ్రాండ్ టెస్టులు..

**-ఎమ్మెల్యే కాలవ వెల్లడి**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** డీఎస్సీ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో అధిక మంది ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో అభ్యర్థులకు గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలియచేశారు. రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో ,విద్యాశాఖ మంత్రి నారా లోకేషబాబు ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా దాదాపు 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగుల్లో ఉద్యోగ భద్రత పట్ల ఓ నమ్మకం ఏర్పడిందన్నారు. ఈనేపథ్యలో ఇదివరకే దాదాపు 14 మంది అత్యుత్తమ భోదకులచే వంద రోజుల పాటు 400 మందికి టెట్, డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇప్పించామన్నారు. టెట్ పరీక్షలో 208 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. శిక్షణ పొందిన వారందరికీ ఈనెల11 నుండి జూన్ 4వ తేదీ వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 గ్రాండ్ టెస్టుల నిర్వాహణకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ పరీక్ష ఏ రోజు నిర్వహించేది మీడియా ద్వారా తెలియ చేస్తామన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. తాము నిర్వహించిన ఉచిత శిక్షణలో పాల్గొనని వారు కూడా ఉపాధ్యాయ పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటే గ్రాండ్ టెస్టుల్లో పాల్గొనటానికి తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

**బసవతారకం కెన్సర్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత నిర్ధారణ పరీక్షలు.**

ఇండో అమెరికన్ బసవతారకం స్మారక కేన్సర్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో రాయదుర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 11న కేన్సర్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. కేన్సర్ లక్షణాలున్న వారు సుదూర ప్రాంతాలకు వెళ్లి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం ఎన్నో వ్యయ ప్రయాసాలతో కూడుకున్నదన్నారు. ప్రజల సౌకర్యార్థం స్థానికంగానే ఉచిత పరీక్షలు నిర్వహిస్తూన్నామన్నారు. అవసరమైన వారు ఆరోజు ఉదయం 9 గంటలకు కనేకల్లు రోడ్ లోని ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్లలో తమ పేర్లు నమోదు చేసుకుని అక్కడే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ -ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి

**పెద్దవడుగూరు. మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి మండలంలోని భీమనపల్లిలో మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అస్మిత రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అందుకు గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు తెలియజేస్తూ గ్రామానికి సరైన రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారని మండల కేంద్రానికి రావాలంటే ముప్పాల గుత్తి రహదారి అధ్యయనంగా మారిందని రోడ్డు బాగు చేయాలని అలాగే తాగునీరు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని చెప్పగానే వీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కారం చేస్తామని ఆయన ప్రజలకు సూచించారు రోడ్డు విషయంపై పంచాయతీరాజ్ శాఖ అధికారులను తెలియజేస్తూ రహదారి బాగు చేసే చర్యలు తీసుకోవాలని చెప్పారు ముఖ్యంగా మండలంలో ఎవరైనా అనిరుద్యోగ యువతలకు 10 నుంచి బిటెక్ విద్యను పూర్తిగా చేసిన వారు ఈనెల 13న తాడపత్రిలో నిర్వహించే జాబ్ మేళా పాల్గొనాలని ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉషారాణి. ఎంపీడీవో బారెన్ సాహెబ్. ఏపిఎం ఖలీల్ .మండల ఇంజనీర్ వరప్రసాద్. సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# గ్రూపు రాజకీయాలు మాని కలిసికట్టుగా పని చేయండి

**-విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట**

**గాండ్లపెంట, మేజర్ న్యూస్** :మండల కేంద్రంలోని ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం ఏర్పాటు చేసినటు వంటి కార్యకర్తల విస్తృ త స్థాయి సమావేశం లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొ న్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తల సమస్య లను కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండి కలసికట్టుగా ఉండి పనులు చేసుకోవా లని, అదేవిధంగా కింది స్థాయి కార్యక ర్తలకు ప్రాధాన్యతను కల్పించాలని, కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క నాయకుడికి,కార్యకర్తకి పార్టీ తగిన ప్రాధా న్యత ఇస్తుందని, నిరుపేద కార్యకర్తలకు పెద్దపీట వేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**స్మశాన వాటికకు దారి, మురికి కాలు వలు ఏర్పాటు, పొలాలకు దారి ఏర్పాటు చేయాలని వినతి**

మండల కేంద్రంలోని గాండ్లపెంట గ్రామం పొలం సర్వేనెంబర్ 1136 నందు 1. 83 సెంట్లు సదరు భూమి నందు హిందూ స్మశాన వాటికకు రహదారి సమస్యను పరిష్కరిం చాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసు కెళ్లారు. మండల కేంద్రం నందు మురికి కాలువలను ఏర్పాటు చేయాలని, అదేవి ధంగా గాండ్లపెంట నుండి అక్కమ్మ గారి గుట్టకు, ఎలుగుటి వారిపల్లి నుండి పోతవాండ్లపల్లి వరకు, ఎలుగుటివారిపల్లి నుండి దేవరకొండ వరకు రైతులు పొలా ల వద్దకు పోవడానికి రహదారులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా, తహశీ ల్దార్ బాబురావుకు సంబంధిత సమస్యను పరిశీలించి పరిష్కరిం చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీ.ఎం కొండయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటర మణారెడ్డి, శివరాం ప్రతాప్, స్థానిక సర్పంచ్ రహమతుల్లా, సర్పంచ్ శివప్ప నాయుడు, సర్పంచ్ సిద్ధార్థ రెడ్డి, ఎంపీటీసీ జయ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మీనర సారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, నాయకులు దొనికొండ ఆనంద్ , దాసిరెడ్డి ,చి న్నోడు, కేశవరెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి బుసనగారి,సికిందర్, రామాంజనేయులు రెడ్డి (రాము), అక్రమ్ భాష, బోర్ వెల్స్ రవి, ఐ టిడిపి పవన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్నేహమంటే ఇదేరా..!! నెమరు వేసుకున్న ఆనాటి తీపి జ్ఞాపకాలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల నందు 1983 - 84 సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి పాఠశాల స్నేహితులు అందరూ ఒకచోట చేరి వారి చిన్ననాటి జ్ఞాపకాలను ఇప్పటి పరిచయాలను ఒకరికొకరు తమ పరిచయాలని అందరితో కలిసి పంచుకున్నారు. వారికి చదువు చెప్పిన గురువులను అందర్నీ అందరు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో స్నేహితులందరూ కలిసి ఒక పండుగలాగా ఆనందంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాని ఘనంగా జరుపుకున్నారు. వివిధ సంస్థల కార్యక్రమాలు భారతనాట్యం కూచిపూడి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఒకరు ఒకరు పరిచయాలు చేసుకుంటూ వారి కుటుంబాలు చాలా ఆనందంగా గడిపారు.




జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం

**-నగర మేయర్ మహమ్మద్ వసీం**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** నగరంలో అన్ని మతాల స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.నగరంలోని స్మశానవాటికకు రూ.67 లక్షల వ్యయంతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,కమిషనర్ బాలస్వామి ,ముత్తువల్లీ షకీల్ షఫీ లతో కలసి మేయర్ మహమ్మద్ వసీం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ స్మశానవాటికల సమస్యలపై స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని,అన్ని స్మశానవాటికల శుభ్రతతో పాటు 15 లక్షలతో లైట్లు ఏర్పాటు చేశామన్నారు.నవోదయ కాలనీ స్మశానవాటికలో రూ.43 లక్షలతో అంతర్గత రహదారుల నిర్మాణం,హెచ్ ఎల్ సి కెనాల్ స్మశానవాటికకు రూ.43 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణపు పనులు చేపట్టడం జరుగుతోందన్నారు.నగరంలో అన్ని మతాల స్మశానవాటికల అభివృద్ధికి తమ పాలక వర్గం అధిక ప్రాధాన్యత ఇస్తోందనన్నారు.గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రతి యేటా స్మశానవాటికలను శుభ్రం చేయిస్తున్నామన్నారు .స్మశానవాటికలో అంతర్గత రహదారుల నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టామని తెలిపారు. హిందూ ముస్లీమ్ క్రిస్టియన్ల పండుగలకు స్మశాన వాటికల్లో శుభ్రత, లైటింగ్, తాగునీరు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్,కమల్ భూషణ్,కో అప్షన్ సభ్యులు శంశుద్దీన్,మాజీ వక్స్ బోర్డ్ చైర్మెన్ కాకజ్ ఖర్ రిజ్వాన్ ,వైసీపీ నాయకులు మహబూబ్ బాషా,దాదా ఖలందర్,గుల్జార్ పేట ఖాజా,ఖాదర్,హుస్సేన్ పీరా,రవీంద్రారెడ్డి, అసిఫ్,రఫీ,చాంద్ బాషా,రియాజ్,కాకర్ల శీనాతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

# పిల్ల కాలువల నిర్మాణానికి ఆదేశాలు ఇవ్వాలి

-సిపిఐ డిమాండ్




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం సత్యసాయి జిల్లాలలో ఆయకట్టుకు నీరు ఇవ్వాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ హాజరై ఆయన మాట్లాడుతూ 9వ తారీఖున అనంతపురం జిల్లా పర్యటనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నాడని ఆయనకు స్వాగతం పలుకుతున్నామని, రైతులకు ఉపయోగపడే హంద్రీనీవా కాలువను పరిశీలించడానికి సీఎం చంద్రబాబు రావడం హర్షినియం. అందువల్లనే ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్నామని, అనంతపురం జిల్లాకు ఆయకట్టుకు నీరు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ విధంగా ఆయకట్టుకు నీరు ఇస్తే రైతులు, చంద్రబాబును పాలతో అభిషేకం చేస్తారని అన్నారు. కర్నూల్ కు 80 వేల ఎకరాల ఆయకట్టుకు, అనంతపురంకు 1,18,000 ఎకరాల ఆయకట్టు శ్రీ సత్యసాయి జిల్లాకు రెండు లక్షల 32వేల ఆయకట్టుకు మొత్తం ఉమ్మడి అనంతపురం జిల్లాకు మూడు లక్షల 50 వేలు ఎకరాల ఆయకట్టు ఉంది. అనంతపురం జిల్లా కింద మొత్తం సాగు అవుతుంది ఆయన పర్యటనలో వీటికి నీరు ఇస్తే చరిత్రలో నిలిచిపోతారని అన్నారు .ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆయకట్టుకు లక్షకి మించి నీరు ఇవ్వలేదు. ఇంత విస్తరణం కలిగిన జిల్లాలో సాగునీరు రాక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నీరు వస్తే ఆత్మహత్యలు ఆపిన ముఖ్యమంత్రి చంద్రబాబు అవుతాడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి గోవిందు, సిపిఐ డివిజన్ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐటియుసి నాయకులు ఈశ్వరయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో వ్యాపారం చేస్తున్న చైతన్య విద్యాసంస్థలు





## పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారమా??

### విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేస్తున్న చైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

### అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎదుట ధర్నా

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు ఫీజుల దోపిడీ అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని కోర్ట్ రోడ్డు దగ్గర ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతు నాయుడు, కుళ్లాయి స్వామి మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపే శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఇప్పుడు చేసుకుంటే ఒక ఫీజు జూన్ లో చేసుకుంటే ఒక ఫీజ్ అని తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని మండిపడ్డారు. పుస్తకాల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు, ఒకటవ తరగతికి 9,000 నుంచి 15 వేల రూపాయల వరకు పుస్తకాలు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు నిబంధనల ప్రకారం విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఒక రూములలో డంపు చేసుకొని వేల రూపాయలకు పుస్తకాలు అమ్ముతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు పెట్టకుండా టెక్నో సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ ఎంపీఎల్ ఒలంపియాడ్ ఈ టెక్నో రకరకాల గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసుకొని ఒక గ్రూపుకి ఒక ఫీజు నిర్ణయించి లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఫీజు నియంత్ర కమిటీని ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముందస్తు అడ్మిషన్లు పుస్తకాల వ్యాపారం అనుమతులు లేని విద్యా సంస్థలపై డీఈవో తక్షణమే ప్రత్యేకమైనటువంటి కమిటీని వేసి జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల చేస్తున్న విద్యా దోపిడి ఆగడాలను అరికట్టాల ని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్ వెంకట్ నాయక్ చందు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఉమామహేష్ కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ ప్రవీణ్ ఆశిష్ సుఫియాను గణేష కెవిఆర్ బాబు తరుణ్ వరుణ్ కార్తిక్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధుగిరి మారెమ్మ ఉత్సవాలు, దీపాల మహోత్సవం

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో కట్టకింద వాల్మీకి వీధిలో గల మధుగిరి మారెమ్మ ఉత్సవాలు మరియు దీపాల మహోత్సవ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఆ మధుగిరి మారెమ్మ అమ్మవారి కరుణా కటాక్షాలు, చల్లని దీవెనలు అందరిపైన ఉండాలని, ఆయు ఆరోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం వాల్మీకి అధ్యక్షులు వెంకటరమణప్ప, వైటిపి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు ఆదినారాయణప్ప, రాయల్ గోపాల్, ఆకులు సూరి, వై టి పి రాము, రవి ప్రముఖులు పాల్గొన్నారు.



## కిషోర్ బాలికలకు సమాజంపై అవగాహన కార్యక్రమం



**హిందూపురం మేజర్ న్యూస్:-** లేపాక్షి మండలం పులమతి అంగన్వాడి కేంద్రం లో హిందూపురం ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి ఆదేశాల మేరకు సూపర్వైజర్ జయమ్మ సూచన మేరకు ఈనెల రెండు నుండి జూన్ 10వ తేదీ వరకు కిషోర్ వికాసం పై వేసవి శిక్షణ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుంది అని అంగనవాడి కార్యకర్త చంద్రకళ తెలిపారు. 11 నుంచి 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలని కిషోర్ బాలికలుగా గుర్తించబడుతారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికలకు చదువు పైన, పోషకాహారం పైన ,వ్యక్తిత్వ వికాసం పైన ,పరిసరాలు, సమాజం గురించి అవగాహన కల్పించారు. ఈ వేసవి శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్యపరంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎలా నడుచుకోవాలో తెలియజేశారు, ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలో ,ఈ శిక్షణ షెడ్యూల్ ప్రకారం తెలియజేశారు, ఈ షెడ్యూల్ ఉన్నంతవరకు కిషోర్ బాలికలు అందరూ విషయాన్ని శ్రద్ధగా వినాలన్నారు. కిషోర్ వికాసమే రేపటి నవ సమాజానికి నాంది కనుక బాల్య వివాహాలు జరగకుండా తమను తామే రక్షించుకోవాలన్నారు. సమాజంలో జరిగే అనర్థాల బారిన పడకుండా స్వీయ రక్షణ కోసం కొన్ని ట్రిక్స్ నేర్చుకోవాలని ,ఆర్థికపరమైన సూచనలను అవలంబించాలన్నారు. కిషోర్ బాలికలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందితే సమాజం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అనిత, రాధిక, తాసిన్ బి, పుష్ప, నాగమణి, సచివాలయ సిబ్బంది ప్రనూష,కిషోర్ బాలికలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 'అనంత'ను కలిసిన ఖాజా మైనుద్దీన్



**అనంతపురము రూరల్ మెజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నగర కార్యదర్శిగా ఖాజా మైనుద్దీన్ నియమితు లయ్యారు. ఈ మేరకు మంగ ళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డిని ఆయన స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మైనార్టీలకు పెద్ద పీట వేసింది వైసీపీనేనని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలపై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు. 1వ డివిజన్‌కు చెందిన నాయకులు హనుమంతు, మాజీ కన్వీనర్ ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలి



**విడపనకల్, మేజర్ న్యూస్ :** ఆశావర్కర్లకు నెలకు కనీస వేతనం 26,000 రూపాయిలు ఇవ్వాలని సిఐటియు నాయకులు రంగారెడ్డి మంగళవారం విడపనకల్, పాల్తూరులో ఉన్న పిహెచ్ సి వైద్యులు పుష్పా, శివశంకర్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఆశావర్కర్లు ను పర్మినెంట్ చేయాలని, లేబర్స్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ లు సాధనకై కార్మిక సంఘం పిలుపుమేరకే ఈ నెల 20న జరుగుతున్న దేశవ్యాప్తంగా సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొనాలని కోరారు.

# విద్య మాఫియాకు అడ్డుకట్ట వేయండి







## ఏ ఐ ఎస్ బి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా

### విద్యాశాఖ అధికారి కి వినతి

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ముందస్తు అక్రమ అడ్మిషన్లు అరికట్టాలని, విద్య పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం అనంతపురం విద్యాశాఖ కార్యాలయం ఎదుట అఖిల భారత విద్యార్థి బ్లాక్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూ.. ఆ పాఠశాలల పేరుతో ముద్రించిన పుస్తకాలను విక్రయిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్య పేరుతో దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణమే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని ఆ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అనంతపురం నగరంలో ఉన్న శ్రీ చైతన్య, నారాయణ, ఏ జి ఎస్,ఎడిఫై ఇన్ఫినిటీ ఇతర ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య మాఫియాను తెర లేపుతున్నాయన్నారు. అంతే కాకుండా విద్యార్థి తల్లిదండ్రులు మభ్యపెట్టి వివిధ అనుమతి లేని కోర్సుల పేరుతో వేలాది లక్షలాది రూపాయలు విద్యార్థి తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారన్నారు. తక్షణమే విద్య మాఫియాకు తెర లేపుతున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఏ జి ఎస్ పాఠశాల వారు నిబంధనలకు వ్యతిరేకంగా రేకుల షెడ్డులో తరగతులు నిర్వహిస్తూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. తక్షణమే ఏజీఎస్ పాఠశాలపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని డీఈవో కి తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు విజయ్, మధు, మనోహర్,వంశీ, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

### ఉరవకొండలో కిశోరి వికాసం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కిశోరి బాలికలు నిర్దేశిత సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఉరవకొండ ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ బి. ఎన్ శ్రీదేవి, సహాయ సిడిపిఓ ఎల్లమ్మ తెలిపారు. మంగళవారం ప్రాజెక్టు పరిధి ఉరవకొండ ఐటిఐ కళాశాలలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించగా సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. ఇందులో భాగంగా 15 – 18 ఏళ్ల మధ్య వయసు కలిగిన బాలికలకు రుతుక్రమం, పరిశుభ్రత, లైంగిక విద్య పట్ల అవగాహన కల్పించారు. నెలసరి సమయంలో ఐరన్, ప్రోటీన్ సమృద్ధిగా ఉండే సమితుల ఆహారం తీసుకోవడం మేలన్నారు. విటమిన్ సి, ప్రోటీన్లు ఉండే ఆహారాలు తీసుకోవాలని, యోగ, వ్యాయామాలు నిత్యం చేయడం అలవాటుగా చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆడపిల్లలు, స్త్రీలు రుతుక్రమం సురక్షితంగా, గౌరవంగా నిర్వహించుకోవడానికి మరుగుదొడ్ల అవసరంపై దిశా నిర్దేశం చేశారు. రుతుక్రమం పురుషులకు సందేశం, రుతుక్రమం ప్రతినెల వస్తుందని,3 నుంచి 7రోజుల వరకు ఉంటుందని చెప్పారు. రుతుక్రమం సమయంలో వాడే ఉత్పత్తులు, వాటిని పారవేసే పద్ధతుల పట్ల బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఎన్ విజయ కుమారి, ఏ టి ఓ శ్రీ రేఖ, ఏఎన్ఎం మాల శ్రీ, సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




## సిఐటియు డిమాండ్

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజు మున్సిపల్ కమిషనర్ కార్యాలయల ఎదుట ధర్నా నిరసన కార్యక్రమంలో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు 60 సంవత్సరాల రిటైర్మెంట్ పేరుతో 17 మందిని తొలగించడం జరిగిందని వారికి ఎటువంటి రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారి బిడ్డలకు ఉద్యోగం కల్పించకుండా విధి నిర్వహణలో 9 మంది కార్మికులు అనారోగ్యం కారణంగా చనిపోయి నేటికీ నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా వారికి ఎటువంటి డెత్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారి బిడ్డలకు ఉద్యోగం కల్పించకుండా ప్రభుత్వం మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వివరిస్తున్నటువంటి తీరు ఇప్పటికే ఈ సమస్యల పైన పలుమార్లు ప్రభుత్వ అధికారులు చుట్టూ తిరుగుతున్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 5, 6, 7వ తేదీల్లో ధర్నాలు 8న మున్సిపల్ కార్యాలయాలు ముట్టడి కార్యక్రమం చేయాలనే రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు తీర్చకపోతే మే 20 తేది దేశవ్యాప్త సమ్మె చెయ్యాలనే కార్మికులు పెద్ద ఎత్తున నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఎంహెచ్ఓ శోభన్ రెడ్డి , మేనేజర్ సుధాకర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ లకు, సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి కే మల్లికార్జున, పి జగదీష్, ఏ ఆనంద్, నాయకులు రామచంద్ర, గుర్నాథ్, శంకర్ మూర్తి, ప్రదీప్, కవిత, ఓబులమ్మ, శోభమ్మ, కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కంచి సముద్రం పిల్లిగుండ్ల కాలనీలో కిశోర వికాసం కార్యక్రమం

**లేపాక్షి, మేజర్ న్యూస్:** లేపాక్షి పంచాయతీ కంచి సముద్రం, పిల్లిగుండ్ల కాలనీ లో మంగళవారం అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ వికాసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రా పోరర్టు బాలికలు కోసం కిషోర్ వికాసం లక్ష్యం, ఉపయోగాలపై వారికి వివరించారు. బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. విద్య, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి 12 అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని సిద్దాపురం తాండ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న పేకాటరాయలను ఆరు మందిని అదుపులోకి తీసుకున్నట్లు, వారి వద్ద నుంచి రూ. 6350 నగదు 52 పీకమొక్కులను స్వాధీనం చేసుకునే కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ దాడులలో పోలీసులు మల్లికార్జున, రంగారెడ్డి రామాంజనేయులు, పాల్గొన్నారు.

## మండలంలో ఉపాధిహామి పనులు కొనసాగించండి : సిపిఐ




**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల వ్యాప్తంగా కూలీలకు ఉపాధిహామి పనులు వెంటనే కల్పించాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి పంచాయితీలోను ప్రతి గ్రామంలోను ఉపాధి హామీ పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎంపీడీఓ స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాలలో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లు ఏర్పాటు చేసి పని అడిగిన ప్రతి ఉపాధి కూలీకి పని కల్పించాలని తెలియజేశారు.

## ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని జెసి స్వగృహంలో ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి లు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డిని జెసి ప్రభాకర్ రెడ్డి శాలువాతో సత్కరించి, మిఠాయిని తినిపించారు. అనంతరం పలు అంశాలపై జెసితో చర్చించారు.

హామీలు అమలు చేయలేక సీఎం చంద్రబాబు

# డైవర్స్ పాలిటిక్స్ అమలు చేస్తున్నారు

- అమ్మకు వందనం, ఉచిత బస్సు హామీ కనుచూపు మేరలో కానరాలేదు

- నాడు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని.. నేడు రూ.4.60 పైసులతో కొనుగోలునా?
- శ్రీకాంత్‌రెడ్డికి అభినందనలు
- ▪ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులురెడ్డి

కదిరి, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేక నేడు డైవర్ పాలిటిక్స్ చేస్తున్నారని,ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేస్తున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పూల శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నల్లచెరువు మండలం ఉప్పార్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని రేశ్విత కంటి చూపు కనిపించడంతో ఆరు నెలల క్రితం తన తెలియజేశారని, కడపలో చికిత్సలు చేయించి, కంటి ఆపరేషన్ చేయిస్తామని తండ్రితో చెప్పామని, అయితే విద్యార్థినికి కంటి ఆపరేషన్ చేయి ంచే విషయంలో బంధువు, సోదరుడు శ్రీకాంత్‌రెడ్డి విద్యార్థిని ఆపరేషన్‌కు అయ్యేఖర్చు అంతా తానే భరిస్తానని ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రజలను సమస్యల్లో ఆదుకొనేందుకు ఎవరూ ముందుకు వచ్చినా కూడా హర్షనీయమని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం సెకీతో 2.69పైసలకు విద్యుత్ ఒప్పందం కుదుర్చుకొంటే చంద్రబాబు, టిడిపి నాయకులు జగన్‌పై వేలకోట్లు దోచుకొంటున్నారని ఆరోపించారని, నేడు చంద్రబాబు ప్రభుత్వం యాక్సెస్ డెవలెపర్స్‌తో రూ. 4.60 ఒప్పందం కుదుర్చుకొన్నారని, చంద్రబాబు



ఎన్నిలక్షల కోట్లు దోచుకొంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఈ ఒప్పందం 25 ఏళ్లు కుదుర్చుకొన్నారని, 4.60 పైసలకు తక్కువ కాకుండా ఒప్పందం కుదు ర్చుకొన్నట్లు తెలిపారు. ఇప్పటికే చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు రూ. 15వేల కోట్లు భారం వేసిందని, గతంలో రూ. 300లు వచ్చే కరెంట్ బిల్లు నేడురూ.1000లు వస్తోందని వాపోయారు. తాము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు తగ్గిస్తామన్న చంద్రబాబు నేడు బాదుడే బాదుడు అన్న రీతిలో వ్యవహారం కొనసాగుతోందన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చారని, చంద్రబాబు 11 నెలల పాలనలో ఏ హామీ అమలు చేశారని ప్రశ్నించారు. అమ్మకు వందనం ఊసే లేదని, అది కూడా విడతల వారీగా అమలు చేస్తామని టీడీపీ నాయకులే లీక్‌లు ఇస్తున్నారని ఆరోపించారు. రైతు భరోసా అమలు చేయలేదని, ఉచిత గ్యాస్ సబ్సిడీ నేటికీ 70శాతం కుటుంబాలు అమలు కాలేదని, మహిళలకు ఉచిత బస్సు హామీ కనుచూపు మేరలో కనిపించడం లేదన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం ప్రతి కుటుంబాని రూ. లక్ష బాకీ పడ్డారని తెలిపారు. ఇటీవల రాజధాని అమరావతి పున:ప్రారంభోత్సవం పేరిట ప్రధానమంత్రినికి తీసుకొచ్చి పెద్ద ఎత్తున ప్రభుత్వ నిధులను ఖర్చు చేశారని, రాజధాని అభివృద్ధి కోసం కనీసం రూ. 1000కోట్లు కూడా తీసుకొచ్చిందని లేదన్నారు. నాడు జగన్మోహన్‌రెడ్డి 4వేలకు పైగా ఉన్న మద్యం షాపులను 2వేల కుదించారని, ప్రభుత్వం మద్యం షాపుల నిర్వహణలో ఎక్కడా కూడా అవినీతి జరగలేదన్నా రు. కానీ నేడు సీఎం చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకివచ్చాక మళ్లీ విచ్చల విడిగా దోపిడీకి పాల్పడ్డారని, తెదేపా నాయకులు, కార్యకర్తలే ఈ దోపిడీ చేస్తున్నారనిఆరోపించారు. నేడు ఏ గ్రామంలో చూసినా బెల్టు షాపులు ఉన్నాయని, గ్రామాలలో నీరు కూడా దొరుకుతుందో లేదో తెలియదు కానీ మద్యం మాత్రం లభిస్తోందని, ప్రజలను మత్తులో ముంచుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని, కదిరి పట్టణంలో ఎవరిని అడిగినా కూడా ఒక్క సెంటు స్థలం కొనుగోలు, అమ్మకాలు జరిగే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## కుల గణన పై తమిళనాడు తరహా రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి.

- కులగనణ, రిజర్వేషన్ల కు ఎన్ డి ఏ ప్రభుత్వం వ్యతిరేకం.
- మాజీ మంత్రి రఘు వీరారెడ్డి వ్యాఖ్యలు.




మడకశిర, మేజర్ న్యూస్ : రిజర్వేషన్లపై తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం 69% అమలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్రాల లో 50% మాత్రమే రిజర్వేషన్లను అమలు చేస్తూ ఉందని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నీలకంఠా పురం గ్రామంలో మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం కులగణన, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. కులగణన గురించి మాట్లాడేవారు నక్సలైట్లుగా ఎన్డీఏ ప్రభుత్వం పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు . దేశంలోని ఎస్సీలు ఎస్టీలు బీసీలు, మైనారిటీలకు రాజ్యాంగబద్ధంగా రావలసిన అడ్మిషన్లను అందకపోవడం దారుణం అన్నారు. రాజ్యాంగంలో ఉన్న 15వ సవరణ ప్రకారం ఈ సంవత్సరం రిజర్వేషన్లకు అర్హులైన వారందరికీ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్లను నిర్వహించాలన్నారు. ఈ కుల గణన రిజర్వేషన్లపై పార్లమెంటులో చర్చలు జరపాలన్నారు. దేశంలోని 140 కోట్ల ప్రజలకు ప్రయోజనం ఉండే విధంగా రిజర్వేషన్ల, కులగణన కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహిం చాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ కులగనణ రిజర్వేషన్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు ఉన్న సీట్లను గత ప్రభుత్వం తగ్గించిందన్నారు. రాజ్యాంగంలోని 15 (5) సవరణ ప్రకారం ప్రైవేట్ విద్యాలయాల్లో అడ్మిషన్లను రిజర్వేషన్ల ప్రకారం ఈ సంవత్సరం నుండి అమలు చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్లను తొలగించాలని అదేవిధంగా కులగణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఎన్డీఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత : ఎంపీపీ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యా వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అందులో భాగంగా మండల పరిధిలోని గుడ్డంపల్లి తండా గిరిజనలు దశాబ్దా లుగా ఎదుర్కొంటున్న నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అదనంగా నూతన బోరు దానికి నూతన విద్యుత్ మోటారు ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ ఆదినారా యణ యాదవ్ తెలిపారు. గుడ్డంపల్లి తండాలో సుమారు 500 గిరిజన కుటుం బాలు జీవనం సాగిస్తున్నాయని, చెంతని జిల్లేడు బండ రిజర్వాయర్ ఉన్న ప్రజలు దశాబ్దాలుగా తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో ఏర్పాటు చేసిన మంచినీటి పథకాలు గ్రామ ప్రజల అవసరాలు తీర్చలేక పోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింద న్నారు. సమస్యను తెలుసుకున్న మంత్రి తక్షణమే స్పందించి తగు చర్యలు తీసు కోవాలంటూ ఆదే శించడంతో పంచా యతీ నిధులు వెచ్చించి నూతన బోరు విద్యుత్ మోటారు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. వీటి ద్వారా గతంలోని ట్యాంకు లకు నీటిని సరఫరా చేసి



ప్రజల దాహార్తి తీర్చనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతన బోరు, మోటా ర్లకు పూజలు నిర్వహించారు. మండ లంలోని మహిళల స్వయం సమృద్ధి సాధించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న ఆశయంతో బీసీ కార్పొరేషన్ ద్వారా సుమారు 500 మంది మహిళలకు మూడు నెలల పాటు టైలరింగ్ లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుం దని, అనంతరం శిక్షణ పొందిన వారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందివ్వడం జరుగుతుంది అన్నారు..ఆసక్తిగల మహిళలు కుట్టు శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్, వంశీ నాయక్, నాగభూషణ, కృష్ణమూర్తి, రాజా, చంద్రమోహన్, అమీర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు ఆరోగ్య విషయాలపై అవగాహన

వైద్యాధికారి డాక్టర్ పావని



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భస్థ శిశువు నుంచి 6ఏళ్ళు వయసు వచ్చేదాకా చిన్నారుల సంరక్షణ పట్ల తమ వంతు బాధ్యత నిర్వర్తించేలా ఆశా కార్యకర్తలు తల్లులకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ పావని, ఆరోగ్య బోధకులు ఎస్ఎండి షఫీ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ పావని ఆధ్వర్యంలో చిన్నారుల సంరక్షణ, ఆరోగ్య విద్య పై ఆశాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యవంతమైన బాల్యం కోసం మంచి సంతులిత పోషకాహారం, ఆరోగ్యకర అలవాట్లు, పరిశుభ్రత చర్యలు, స్వీయ సంరక్షణ నైపుణ్యాలను భాషాభివృద్ధి దాహొదం చేస్తాయని తెలిపారు. శారీరక మానసిక అభివృద్ధి, ఆరోగ్యకర అలవాట్లు లాంటి అంశాలు పిల్లల ఆరోగ్యం పై ప్రభావం చూపుతాయని గుర్తు చేశారు. ఆశా యాప్ నందు కొత్తగా చేర్చిన అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా శిక్షార్వులు అని హెచ్చరించారు. భ్రుహత్యలకు పాల్పడరాదని తెలిపారు. బాలవివాహాలు నేరమని, 18 ఏళ్ల వయస్సు నిండిన అమ్మాయిలకు మాత్రమే వివాహాలు చేయాలని సూచించారు. కిల్కారి మొబైల్ సందేశాలు గర్భిణీ వినేలా చూడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షుల నియామకం

కదిరి, మేజర్ న్యూస్ :

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కదిరి పట్టణ, మండలాల అధ్యక్షులను నియమించినట్లు నియోజకవర్గ ఇన్చార్జి కేఎస్ షానవాజ్ తెలిపారు. కదిరి పట్టణ అధ్యక్షుడిగా షేక్ అల్లా బకాష్, కదిరి రూరల్ మండలం అధ్యక్షుడిగా మీసాల నాగేంద్ర, తలుపుల మండలం అబ్దుల్ మునాఫ్,తనకల్లు మండలం తోపు , గాండ్లపెంట చంద్రశేఖర్ నాయక్, నల్లచెరువు బాబా ఫక్రుద్దీన్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి కి, సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి, అధ్యక్షులు, కదిరి నియోజకవర్గ ఇన్చార్జి కేఎస్ షానవాజ్ లకు కృతజ్ఞతలు తెలియజే స్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కదిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతుగా నూతన అధ్యక్షులు పేర్కొ న్నారు. ఈ కార్య క్రమంలో ఐవైసీ రాష్ట్ర అధికార ప్రతి నిధి సమీవుల్లా, డిసిసి ప్రధాన కార్యదర్శి జైనుల్లా ,పట్టణ మైనార్టీ అధ్యక్షులు జబీబుల్లా, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి ఫయాజ్, నాగరాజు, వెంకటరమణ, సురేంద్ర, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన నేత అంకె ఈశ్వర్‌కు జన్మదిన శుభాకాంక్షలు జనసేన కార్యాలయంలో సందడి

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు మరియు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వర్ జన్మదిన వేడుకలు ఈరోజు అనంతపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. గుంతకల్ నియోజకవర్గ నాయకుడు మునగాల అనిల్ కుమార్ మరియు అనంతపురం 46వ డివిజన్ ఇంచార్జ యాదవ్ ,చంద్రశేఖర్ , అంకెఈశ్వర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో "జై జనసేన జై జై జనసేన" అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈశ్వర్ కి పార్టీ శ్రేణులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.




## ఆర్డిటి సేవలను పునరుద్ధరించాలని...
# ఆర్ఎస్‌లో భారీ ర్యాలీ

**గుత్తి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ఆరు దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ పేదరిక నిర్మూలనకు పేదల ఉన్నత విద్యాభివృద్ధికి తోడ్పాటునిస్తున్న ఆర్డిటి సేవలను పునరుద్దంచాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు కోరారు. పేదలకు గృహ నిర్మాణాల గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంలోనూ ఎనలేని సేవలందిస్తున్న ఆర్ డి టి సంస్థ పై కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు కాకుండా నిరసిస్తూన్న వైఖరి పై మంగళవారం గుత్తిఆర్ఎస్ లోని పత్తికొండ రోడ్డు, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుండి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పలువురు ఆర్డిటి సంస్థ పై నిషేధం ఎత్తివేయాలని ఆర్డిటి సంస్థలు కాపాడుకుందాం అని ఎఫ్ సి ఆర్ ఏ నిధుల విడుదలకు ప్రభుత్వ వెంటేనే చర్యలు చేపట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్తలు గద్దల మస్తానప్ప, సీనియర్ నాయకులు పెద్దల నాగరాజు, వైయస్సార్ సిపి నాయకులు జిఎం భాషా, భీమ లింగప్ప, మహిళా సంఘం నాయకురాలు గద్దల జయమ్మ, గుత్తి ఆర్ఎస్ కు చెందిన మందల నాగరాజు, పులి, ఈశ్వరయ్య, స్టోర్ డీలర్ మస్తాన్, అరుణ్, ఆదినారాయణ, ఆర్డిటి సి డి సి మెంబర్లు నరసింహులు, ఆర్ డి టి స్కూల్ టీచర్లు లచ్చనపల్లి రంగయ్య, అంజలి, రామకృష్ణ, లచ్చన్ పల్లి మస్తానప్ప, తిరుపాలు తో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఆర్డిటి సంస్థ ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి
# అనూహ్య స్పందన



**బెలుగుప్ప, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం దగ్గర శ్రీ సత్యసాయి భజన మందిరం నందు ఏర్పాటు చేసినటువంటి ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామల నుండి అనేకమంది ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. రాచెర్ల రాజశేఖర్, రాచెర్ల ప్రణవ్ సాయి, కాశంశెట్టి సుధీర్, రాచెర్ల నారాయణ స్వామి కెబి హనుమంతురాయుడు వారి సహాయసహకారాలతో బెళుగుప్ప మండల ప్రజల కోసం చేంజ్ ఫర్ సొసైటీ టీం ఆధ్వర్యంలో కర్నూలు ఆమెలియే కంటి హాస్పిటల్, అనంతపురం మార్క్ హార్ట్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి డాక్టర్ల బృందం సాకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరాన్ని బెలుగుప్ప మండల తహసీల్దార్ సి.ఎస్.షర్మిల రిబ్బన్ కటింగ్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రాంభించారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి వైద్య శిబిరాలు అనేకంగా ఏర్పాటు చేయాలని, ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో గుండె సంబంధిత సమస్యలు, కంటి సంబంధిత సమస్యలకు ఉచితంగా చికిత్సలు అందించారు, ఆపరేషన్ అవసరమైన వారికి ఉచిత బస్సు సహకారంతో ఆసుపత్రికి పంపించడం జరుగుతుంది అని సంస్థ సభ్యులు తెలిపారు. గుండెకు సంబందించి 100మందికి పైగా చికిత్స లు చేయించుకోగ 13 మంది ఆపరేషన్ లకు, కంటికి సంబందించి 35మంది ఆపరేషన్ చేయించాలి అని గుర్తించారు. ఈ కార్యక్రమంలో రచర్ల ప్రణవసాయి, కాశంశెట్టి సుధీర్, చేంజ్ ఫర్ సొసైటీ టీం వ్యవస్థాపకులు జాబివుల్లా షేక్, రాచర్ల రాజశేఖర్, తిలోత్తమ, లహరి, వన్నూరుస్వామి, మధు తిప్పేస్వామి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అసంబద్ధ విధానాలను తొలగించాలి
### ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యావ్యవస్థలో కొనసాగుతున్న అసంబద్ధ విధానాలను తొలగించాలని ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ ప్రతినిధులు జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, జిల్లా పూర్వపు ప్రధాన కార్యదర్శి బి హనుమప్ప, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఎస్. కిషోర్ డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విద్యావ్యవస్థలో నెలకొన్న విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద స్థానిక జోన్ ప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని సంబంధిత వినతిపత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు. తక్షణమే సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాల అంటే 1 నుంచి 5 వ తరగతులలో మోడల్ ప్రాథమిక పాఠశాల లేదంటే బేసిన్ ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగించాలని కోరారు. ఇప్పటికే ఉనికిలో ఉన్న 6 నుంచి 10 లేదా 12 తరగతుల వరకు ఉన్నత పాఠశాలలో కొనసేవగించాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్సి కమిషన్ ను వెంటనే నియమించాలి, 30 శాతం ఐ ఆర్ ను ప్రకటించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగుతో పాటు ఆంగ్లం సమాంతరంగా ప్రవేశపెట్టాలి, 11వ పి ఆర్ సి బకాయిలు, పెండింగులో ఉన్న 3 డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ వారికి ఓ పి ఎస్ అమలు చేయాలని, ఏక రీతిలో పదోన్నతుల కోసం సీనియారిటీ జాబితాలు తయారు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ఉరవకొండ మండల అధ్యక్షులు దాసరి పాండురంగ, పూర్వపు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజేష్, కె. నాగేంద్ర, మనోహర్, దాదాకలందర్, ముఖ్య సభ్యులు పాలాక్షి, అశోక్ కుమార్, మనోహర్, శర్మాస్ వలి తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షతో అధిక దిగుబడి



**పామిడి. మేజర్ న్యూస్ :** పంచాయతీ పరిధిలోని పి.కొత్తపల్లి గ్రామంలో మండల వ్యవసాయాధికారి లీలా వసుంధర ఆధ్వర్యంలో మంగళవారం భూసార పరీక్షలపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న టెక్నికల్ అగ్రికల్చర్ అధికారి శేఖర్ రెడ్డి రైతులకు భూసార పరీక్షలపై పూర్తి అవగాహన కల్పించారు.రైతు అయినా పంట పండించాలంటే మూడు ముఖ్య పెట్టుబడులు అవసరం భూమి విత్తనం నీరు వీటిలో ముఖ్యమైంది భూమి. రైతు ముందుగా తన భూమి గుణగణాలు తెసుకొని ఏ పంటకు అనుకులంగా ఉంటుందో చూడాలి.కాబట్టి కొత్త పంట సాగు మొదలు పెట్టె ముందే మట్టి పరీక్షలను చేయించుకోవాలి.ఇందుకు అనువైన సమయం మార్చి,ఏప్రిల్ మరియు మే మాసాలలో ఇదే మట్టి పరీక్షలో పంటల పెరుగుదలకు పోషకాలు భూమిలో ఎంత మోతాదులో ఉన్నాయో తెలుస్తుంది. దాని బట్టి ఏ పంట వేస్తె బాగా సాగు అవుతుంది అని ఒక అంచనాకి రావచ్చు.నేల స్వభావం మరియు రకాలను తెలుసుకొని ఆమ్ల,క్షార మరియు తటస్థ, వాటి సవరణ మార్గాలు చేపట్టవచ్చు.నేలలోని ప్రధాన ధాతువులు ఏస్థాయిలో ఉన్నవి తెలుసుకొని వివిధ పంటలకు వేయవలసిన మోతాదు నిర్ణయించవచ్చు. పరీక్ష చేసిన నేలకు అనుకూలమైన పంటలను సూచించవచ్చు.ఫలితాల వల్ల రైతు ఎరువులను కావలసిన మేర మాత్రమే ఉపయోగించి ఖర్చులు తగ్గించుకుని దిగుబడిని పెంచుకోవచ్చు. నేల యొక్క సారాన్నిపెంచడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి తెలుస్తుంది. నమూనాలను సేకరించడానికి అనువైన సమయం రైతులు భూసార పరీక్షల కోసం పంట పొలంలో లేని సమయంలో మట్టి సేకరించాలి నేల పొడిగా ఉన్నప్పుడు పొలం ఆరి ఉండేటప్పుడు మార్చి నుంచి మే నెల తీసుకోవాలి పండ్ల తోటలు సాగు చేసే రైతులు చెట్లకు ఎలాంటి ఎరువు చల్లక ముందే, మట్టి నమూనాలు సేకరించాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లీలా వసుంధర. ఏఐఓ శ్రీనివాసరావు సిఈఓ ఫయాజ్ రామాంజనేయులు సుధాకర్. శివ. శంకర్ రెడ్డి. గోపాల్ రెడ్డి. శివారెడ్డి .సునీల్ రెడ్డి .వెంకట్ రెడ్డి బాలరాజు. రోహిత్ .కుమార్ రెడ్డి. తదితర రైతులు పాల్గొన్నారు.



## ఏఐటియుసి ఆటో యూనియన్
# నూతన కమిటీ ఎన్నిక

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎంజీఎం గ్రౌండ్ నందు మంగళవారం ఏఐటీయూసీ గుర్నాథ్ సర్కిల్ ఆటో యూనియన్ నూతన కమిటీ ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు వేమయ్య యాదవ్ హాజరు కావటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటీత కార్మికులు, సంఘటిత కార్మికులు కలిసి ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆటో యూనియన్ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో మంచి పేరు గుర్తింపును తెచ్చుకోవాలని, సీరియల్ పాటించాలని ,తాగి బండి నడుపుకుండా ఉండాలని అలాగే యూనిఫామ్స్ ధరించాలని తెలిపారు.కమిటీ అధ్యక్షులుగా లేపాక్షి షబ్బీర్, కార్యదర్శిగా రఫిక్, కోశాధికారిగా హిందూపురం షబ్బీర్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, అక్రమ్, చిలమత్తూరు ముబారక్, షేక్షా, సహాయ కార్యదర్శిలుగా రహమతుల్లా, జహీర్, సాదిక్, కమిటీ మెంబర్లుగా ఈశ్వర్, నూరుల్లా, తన్వీర్ తదితరులను ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో ఏఐటియుసి తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, అధ్యక్షులు జబివుల్లా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి,ఆటో యూనియన్ తాలూకా అధ్యక్షులు సమీవుల్లా, కార్యదర్శి నౌషద్, ఉపాధ్యక్షులు అన్సర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి,మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా
## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు.కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.





## సీత రామ లక్ష్మణ ఆంజనేయ

# విగ్రహ ధ్వజ ప్రతిష్టాపన..

### ఏ. నారాయణపురం గ్రామంలో మూడురోజుల పాటు ప్రత్యేక పూజలు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏ నారాయణపురం గ్రామంలో సీత రామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహ ధ్వజ ప్రతిష్టాపన, నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. నేటి నుండి మూడు రోజులపాటు విశేష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం 7 గంటలకు గణపతి పూజ, గోపూజ, గంగపూజ, పుణ్యాహ వాచనము, యాగశాలాప్రవేశం, నాందీమాత్రకాపూజనం, రక్షాబంధనం పంచగవ్యప్రోక్షణ, ప్రాశన ఋత్విగ్వరుణం, షోడశస్తంభ, చతుర్ద్వారం పూజనం, దిగ్రక్షణం, సూత్రవేష్టనం, నవగ్రహ, వాస్తు మంటప ఆరాధన, ప్రధాన కలశస్థాపన, జపాలు, బింబమూర్తులకు పంచామృత అభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం. 12:00 గంటల నుండి అన్నదానం కార్యక్రమముజరుగును. సాయంత్రం ఐదు గంటలకు మృత్యంగ్రహణం, సాయంప్రదోషపూజ, అంకురార్పణ, మూలమంత్రజపాలు, సాయందీక్షా హెూమము, జలాధివాసము, స్వస్తి, మంగళహారతి–తీర్థప్రసాద వినియోగం. గురువారం ఉదయం ఏడు గంటలకు మంటదేవతతో ప్రాతఃకాలపూజ, బింబమూర్తులకు పంచామృత అభిషేకం గ్రామోత్సవం, దీక్షాహెూమము, గణపతి, పురుషసూక్త, శ్రీసూక్త హవనము జపాలు, ధాన్యాధివాసము మహామంగళ హారతి, తీర్థప్రసాద వినియోగం. 12:00గం?ల నుండి అన్నదానం కార్యక్రమముజరుగును. సా. 5 గం?లకు 108 కలశాలతో మహాన్నవనము, సాయంప్రదోషపూజ, జపాదులు, ధాన్యాధివాస, ప్రాసాదాధివాస, శయ్యాధివాసాదులు, దీక్షాహెూమములు, బింబమూర్తులకు శయ్యాధివాసం, పుష్పాధివాసం, స్వస్తి మంగళహారతి– తీర్థప్రసాద వినియోగము. శుక్రవారం ఉదయం ఏడు గంటలకు ప్రాతఃకాలపూజ, యంత్రపూజ, నర్తపూజ ఉదయం నుండిలోపు యంత్ర ప్రతిష్ట, విగ్రహప్రతిష్ట, తదనంతరం ప్రతిష్టాహెూమాలు, శాంతిలౌష్టిక, న్యాస హెూమాలు, బింబకళాన్యాసము ప్రాణప్రతిష్ఠ పూర్ణాహుతి, నేత్రోన్మీలనము, జ్వాలాతోరణ, కూష్మాండ, రక్తాన్నబలి దేవతాదర్శనము, మహామంగళహారతి, వసంతోత్సవం, యజమానాభిషేచనం తీర్థప్రసాదవినియోగం. 12:00 గం?ల నుండి నారాయణసేవా (అన్నదానం కార్యక్రమము) నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని, కావున భక్తాదులు హాజరై సీతారాముల లక్ష్మణ ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## వేసవి శిక్షణ తరగతులను

# సద్వినియోగం చేసుకోవాలి






### బిజిల్లా గ్రంధాలయ సంస్థ అధికారి పి రమ

**అనంతపురం మేజర్ న్యూస్:** జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి పి. రమ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ హాలులో జరిగిన వేసవి శిక్షణ శిబిరంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ మాట్లాడుతూ గత నెల 28న జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభించారని, ఈ శిబిరాలు జూన్ 6వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. రిటైర్డ్ ఎక్సైజ్ డిఎస్పి శ్రీహరి విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్, జనరల్ నాలెడ్జ్ వివరించారు. మహేష్ విద్యార్థులకు పుస్తకాలను చదివించి కథలను చెప్పి, విద్యార్థినీ విద్యార్థుల చేత కథలను చెప్పించి వారి జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి దోహదం చేశారు. కరాటే మాస్టర్ శ్రీనివాసులు విద్య ఆత్మరక్షణకు మాత్రమే ఉపయోగించాలని, చక్కటి ఆరోగ్యం కోసం వ్యాయామం చేయడం చాలా ఉపయోగపడుతుందని తెలియజేశారు. విద్యార్థులకు కరాటేలో మెలకువలను నేర్పించారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ ఎలా వేయాలి, పెయింటింగ్ ఎలా చేయాలి అనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. శ్రీరాములు మోటివేషన్ గురించి , డాన్స్ మాస్టర్ రమేష్ కుమార్ మాస్టర్ విద్యార్థినీ విద్యార్థులకు డాన్స్ లో మెలుకువలు నేర్పించారు. ఇంకా నగరంలో ఎవరైనా విద్యార్థిని విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనాలంటే జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సంప్రదించాలని ఆమె తెలియజేశారు.